మానేరు
# జనత ®
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక

2.3.2026 సోమవారం Monday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 312 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..
[illegible]..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

## సెమీస్‌కు భారత్..








## రోడ్డు భద్రతా సెస్
# భరోసానా? భారమా?

ప్రమాదాల గణాంకాలు ఆందోళనకరం

పారదర్శకతపై ప్రజల ప్రశ్నలు







తెలంగాణ ప్రభుత్వం కొత్తగా రిజిస్టర్ అయ్యే వాహనాలపై 'రోడ్ సేఫ్టీ సెస్' విధించాలని నిర్ణయించింది. ద్విచక్ర వాహనాలపై 2,000, కార్లపై 5,000, భారీ వాహనాలపై 10,000 వరకు ఒకసారి చెల్లించాల్సి ఉంటుంది. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు, భద్రతా చర్యలను బలోపేతం చేయడానికి ఈ నిధులు వినియోగిస్తామని ప్రభుత్వం చెబుతోంది.



యాంసాని శివ కుమార్
ఎడిటర్ - జనతా న్యూస్



## పదవికే వన్నె తెచ్చిన సభాపతి

**విలువల రాజకీయాలకు నిలువుటద్దం దుద్దిళ్ల శ్రీపాదరావు**

మంథని గడ్డ గర్వించదగ్గ బిడ్డ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతి నేడు. రాజకీయాల్లో సౌమ్యతకు, మేధస్సుకు, ధైర్యానికి ప్రతీకగా నిలిచిన ఆయన ప్రస్థానం నేటి తరానికి దిక్సూచి.

- మంథని, మార్చి 02

## ఏకగ్రీవ పంచాయతీలకు నేను మాట నిలబెట్టుకున్నా...
# కాంగ్రెస్‌ను నిలదీయండి

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**



కరీంనగర్,జనతా న్యూస్ : ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీలకు ప్రోత్సాహక నిధులు అందజేస్తానని గత పంచాయతీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను తాను నిలబెట్టుకున్నానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని గన్నేరువరం మండలం పీచుపల్లి, కోహెడ మండలం విజయనగర్ కాలనీ గ్రామ పంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికైన నేపథ్యంలో, తన పార్లమెంట్ సభ్యుని స్థానికాభివృద్ధి నిధుల నుండి ఒక్కో గ్రామానికి పది లక్షల

మిగతా 2 లో



## వెలుగుమట్ల బాధితులకు ప్రభుత్వం అండ

**మార్చి 15 నాటికి అర్హులకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు: మంత్రి పొంగులేటి**

ఖమ్మం, మార్చి 01: వెలుగుమట్ల భూదాన్ భూముల ఆక్రమణల తొలగింపులో నిరాశ్రయులైన అర్హులైన పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మార్చి 15 నాటికి అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఆదివారం కలెక్టరేట్‌లో వెలుగుమట్ల బాధితులతో సమావేశమైన మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, నగర పోలీసు అధికారి సునీల్ దత్‌లతో

మిగతా 2 లో



## అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో ఖమేనీ మృతి

- 40 రోజులు సంతాప దినాలు, 7 రోజులు సెలవులు
- ప్రతీకారం తీర్చుకుంటాం.. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ ప్రకటన
- తిరగబడితే మరింత దెబ్బతీస్తాం-ఇరాను ట్రంప్ హెచ్చరిక
- ఖమేనీ మృతి చరిత్రాత్మకం.. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు వ్యాఖ్య

4

## గల్ఫ్ తెలుగువారు అప్రమత్తంగా ఉండాలి

**యుద్ధం నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి**

పరిస్థితులను సమీక్షించాలని అధికారులకు ఆదేశం

2



# గల్ఫ్ తెలుగువారు అప్రమత్తంగా ఉండాలి

## యుద్ధం నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

## పరిస్థితులను సమీక్షించాలని అధికారులకు ఆదేశం

**హైదరాబాద్ :** ఇరాన్తో పాటు గల్ఫ్ ప్రాంతాల్లో ఉన్న తెలుగు ప్రజలంతా అత్యంత .. అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి పిలుపునిచ్చారు. యుద్ధం కొనసాగుతు న్నందున భద్రతా మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఆయా దేశాల్లో ఉన్న భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచన లు, హెచ్చరికలను ఎప్పటికప్పుడు పాటించాలని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే తెలుగు ప్రజలను సురక్షితంగా రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటుందని భరోసా ఇచ్చారు. ఇరాన్ మరియు ఇతర గల్ఫ్ దేశాల్లో ఉ న్న తెలంగాణ వాసుల పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తున్నదని సీఎం హామీ ఇచ్చారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు తీసుకు నేందుకు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులను ఆదేశిస్తూ.. అప్రమత్తం చేశారు. తెలంగాణ ప్రజల భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధా న్యమని, ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# ఏకగ్రీవ పంచాయతీలకు నేను మాట నిలబెట్టుకున్నా... కాంగ్రెస్‌ను నిలదీయండి



మొదటి పేజీ తరువాయి

రూపాయల చొప్పున ప్రోత్సాహక నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. శుక్రవారం ఆయా గ్రామాలను సందర్శించిన కేంద్ర మంత్రి, గ్రామస్థుల సమక్షంలో సర్పంచులకు నిధుల ఆమోద పత్రాలను అందజేశారు. విజయనగర్ కాలనీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, విద్యా సదుపాయాల మెరుగుదల కోసం మరిన్ని నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు. కొందరు విమర్శలు చేసినా తన లక్ష్యం గ్రామాభివృద్ధేనని స్పష్టం చేశారు. తరువాత పీచుపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏకగ్రీవ పంచాయతీలకు పది లక్షల రూపాయల చొప్పున ప్రోత్సాహక నిధులు ఇస్తామని ప్రకటించిందని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా వెయ్యి రెండు వందలకుపైగా పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయని, ఒక్కో పంచాయతీకి పది లక్షల చొప్పున మొత్తం వంద ఇరవై కోట్లకు పైగా నిధులు విడుదల చేయాల్సి ఉందని తెలిపారు. అయితే ఇప్పటివరకు నయాపైసా కూడా ఇవ్వలేదని విమర్శించారు. హామీలు ఇచ్చి అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. గతంలో కూడా ఇలాంటి హామీలు ఇచ్చి అమలు చేయలేదని అన్నారు. రెండు ప్రధాన పార్టీలు గ్రామాలను కేవలం ఓటు రాజకీయాల కోసమే ఉపయోగించుకుంటున్నాయని విమర్శించారు. ప్రజలు ఈ విషయంపై ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సరైన నిధులు కేటాయించడం లేదని అన్నారు. మాజీ సర్పంచులు చేసిన పనులకు బిల్లులు చెల్లింపులో ఆలస్యం జరిగిందని, దీనివల్ల ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధి కోసం దశల వారీగా భారీ మొత్తంలో నిధులు మంజూరు చేస్తోందని తెలిపారు. గ్రామ స్వరాజ్యం, గాంధీ ఆశయాలు గురించి మాట్లాడే ముందు గ్రామాలకు నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

# సమాచార లోపం వల్లే శారదాపీఠం భూములపై గందరగోళం

## పొరపాట్లు సరిదిద్దుకునేందుకు

## మాకెలాంటి భేషజాలు లేవు: మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్ :** కోకాపేట్ లోని శ్రీ శారదా పీఠం భూముల వ్యవహారంలో సమాచార లోపంవల్లే గందరగోళం తలెత్తిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఆ భూములు పీఠానికే చెందుతా యని, ఇందులో ఎలాంటి సందేహంలేదన్నారు. పీఠం అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్య క్రమాలకు ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉ ంటామన్నారు. ఆదివా రం కోకాపేట్ లోని శ్రీ శారదా పీఠాన్ని సందర్శించి అక్కడి రాజ శ్యామల అమ్మవారి ఆలయం, ఇతర నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఉత్తర పీఠాధిపతులు స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామియాతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ (కాబ (బాయి మీడియాతో మాట్లాడుతూ తమ ప్రభుత్వానికి భేషజాలు లేవని, తప్పులు దొర్లితే ఎప్పటికప్పుడు పరిదిద్దుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. వాస్తవాలు తెలిసిన వెంటనే శారదా పీఠం భూముల విషయంలో జరిగిన పొరపాటును వెంటనే సరిదిదుకున్నామన్నారు. మతాన్ని అడ్డు పెట్టుకొని కొందరు బీజేపీ. బీఆర్ఎస్ నాయకులు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని వి మర్శించారు. బాపు ఘాట్ అభివృద్ధి విషయంలో ప్రజు భీష్టం మేరకే ముందుకెళ్తా మని, తప్పుడు ప్రచారాన్ని సమ్మోదని స్థానికులు మంత్రి విజ్ఞప్తి చేశారు.

# పదవికే వన్నె తెచ్చిన సభాపతి



## విలువల రాజకీయాలకు నిలువుటద్దం దుద్దిళ్ల శ్రీపాదరావు

మంథని, మార్చి 02: మంథని గడ్డ గర్వించదగ్గ బిడ్డ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతి నేడు. రాజకీయాల్లో సౌమ్యతకు, మేధస్సుకు, ధైర్యానికి ప్రతీకగా నిలిచిన ఆయన ప్రస్థానం నేటి తరానికి దిక్సూచి.

1937 మార్చి 02న ప్రస్తుత జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో జన్మించిన శ్రీపాదరావు, చిన్ననాటి నుంచే విద్యలో ప్రతిభ కనబర్చారు. ధన్వాడలో ప్రాథమిక విద్య, మంథనిలో ఉన్నత పాఠశాల విద్య పూర్తి చేసిన ఆయన, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి న్యాయశాస్త్రంలో పట్టా పొంది, న్యాయ విద్యలో స్వర్ణ పతకం సాధించారు. మేధస్సు, క్రమశిక్షణ, కృషి ఆయన వ్యక్తిత్వానికి మూలస్తంభాలు. 1957 ఫిబ్రవరి 19న మంథనిలో జయశ్రీతో వివాహం జరిగింది.

తండ్రి మరణానంతరం ప్రజా సేవలో అడుగుపెట్టిన శ్రీపాదరావు, 1964లో తన స్వగ్రామమైన ధన్వాడకు ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికై ప్రజా జీవితం ప్రారంభించారు. ప్రజల విశ్వాసాన్ని సంపాదించిన ఆయన, 1983లో తొలిసారి మంథని నియోజకవర్గం నుంచి శాసనసభ్యుడిగా గెలుపొందారు. అనంతరం మరో రెండు పర్యాయాలు అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నారు.

1989లో శాసనసభ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఆయన రాజకీయ జీవితంలో చారిత్రక ఘట్టం. 1991 నుండి 1994 వరకు సభాపతిగా నిర్వహించిన బాధ్యతలు ప్రజాస్వామ్య చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించాయి. అధికార, ప్రతిపక్షాలకు సమాన గౌరవం ఇస్తూ సభను నడిపిన ఆయన, నిష్పాక్షికతకు కొత్త అర్థం చెప్పారు. సభా మర్యాదలను కాపాడడంలో ఆయన చూపిన కట్టుదిట్టమైన వైఖరి నేటికీ ఆదర్శంగా నిలిచింది.

నక్సలిజం ప్రభావం తీవ్రంగా ఉన్న కాలంలోనూ ప్రాణాలకు తెగించి మంథని అభివృద్ధి కోసం కృషి చేసిన ధైర్యవంతుడు శ్రీపాదరావు. 1964 నుండి 1999లో అకాల మరణం పొందే వరకు మంథని ప్రజల అభ్యున్నతే ఆయన ధ్యేయం. సాగునీటి సౌకర్యాల విస్తరణ, విద్యా రంగ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన పాత్ర చిరస్మరణీయం.

సౌమ్యత, నిబద్ధత, నిష్కళంకత --- ఇవే ఆయన రాజకీయ జీవితానికి పునాది. పదవులు తాత్కాలికమని, విలువలే శాశ్వతమని తన జీవితం ద్వారా చాటిచెప్పిన నాయకుడు.

ఆయన ఆశయాలను కొనసాగిస్తూ నేడు ఆయన కుమారుడు, తెలంగాణ రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రజా సేవలో ముందుకు సాగుతున్నారు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ విలువల రాజకీయాలకు కట్టుబాటుగా పనిచేస్తున్నారు. ప్రజాస్వామ్యానికి వన్నె తెచ్చిన ఆ మహానేతకు రాష్ట్రం నేడు గౌరవ వందనం అర్పిస్తోంది.

# వెలుగుమట్ల బాధితులకు ప్రభుత్వం అండ





మొదటి పేజీ తరువాయి

కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ భూముల పేరుతో కొందరు వ్యక్తులు డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం అందిందన్నారు. బాధితులు ఎవరికైనా డబ్బులు ఇచ్చి ఉ ంటే నిర్భయంగా పోలీసు అధికారులకు తెలియజేయాలని సూచించారు. వసూలైన డబ్బులు తిరిగి బాధితులకు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వెలుగుమట్ల భూదాన్ భూముల అంశాన్ని కొందరు రాజకీయంగా చూపుతున్నారని, అయితే ప్రభుత్వం దీనిని పూర్తిగా పేదల కోణంలోనే చూస్తోందన్నారు. అర్హులైన నిరుపేదలకు వారి ప్రాంతంలోనే ఇంటి స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. అధికారుల ద్వారా బాధితుల ఆర్థిక పరిస్థితులు, నివాస వ్యవధి తదితర అంశాలను పరిశీలించి అర్హులైన వారికి న్యాయం చేస్తామని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు లేదా ఇప్పటికే లబ్ధి పొందినవారికి కాకుండా నిజంగా అవసరమైన పేదలకే ప్రయోజనం కల్పిస్తామని తెలిపారు. వెలుగుమట్లలో నిర్మించబడే నివాస ప్రాంతాల్లో అంగన్వాడీ కేంద్రం, పాఠశాల, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం వంటి మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి తెలిపారు. గతంలో పట్టాలు ఇవ్వకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రతి అంశాన్ని ఉద్రిక్తంగా చూడవద్దని సూచిస్తూ, మార్చి 15 నాటికి అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు అందేలా చర్యలు చేపడతామని తెలిపారు. మంత్రి వివరణ అనంతరం వెలుగుమట్ల బాధితులు మీడియా ప్రతినిధుల ఎదుట తమకు ఎదురైన పరిస్థితులను వివరించారు. ఈ సమావే శంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు, బాధితులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు రాష్ట్రానికి రాహుల్

## డీసీసీల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత హాజరు

**హైదరాబాద్ :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సోమవారం హైదరాబాద్ రానున్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి కొండల్లోని హరితా రిసార్టులో జరుగుతున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. సమకాలీన రాజకీయాలు-డీసీసీ అధ్యక్షుల పాత్రపై ఆయన దిశా నిర్దేశం చేయనున్నట్టు కాంగ్రెస్ వర్గాలు తెలియజేశాయి. న్యూఢిల్లీ నుంచి ఉదయం 9.20 గంటలకు ప్రత్యేక విమానంలో రాహుల్ గాంధీ హైదరాబాద్ బయలుదేరి10.20 గంటలకు శంషాబాద్ విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా అనంతగిరి రిసార్టుకు హెలికాప్టర్ లో చేరుకుంటారు. ఉ దయం నుంచి సాయంత్రం వరకు శిబిరంలో మాట్లాడడమే గాకుండా చర్చల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో రాహుల్తో పాటు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తదితరులు హాజరుకానున్నారు.

అ ముగింపు సమావేశాన్ని ఆత్మీయ సమ్మేళనంగా మార్చి రాహుల్ గాంధీతో డీసీసీ అధ్యక్షులే గాకుండా వారి కుటుంబ సభ్యులు కూడా ముచ్చటించే అరుదైన అవకాశం దక్కనుంది. కుటుంబ సభ్యులతో కలిసి రాహుల్ భోజనం చేయను న్నారు. ఫోటో సెషన్ కూడా ఉంటుందని పార్టీవర్గాలు తెలిపాయి. ఈ సందర్భం గా




రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై ముఖ్యనేతలతో రాహుల్ చర్చించే అవకాశం ఉందని చెబుతున్నారు. గత నెల 21 న సీఎం రేవంత్ రెడ్డి పార్టీ రాష్ట్ర ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ శిక్షణా తరగతులను ప్రారంభించిన విషయం తెలిసిందే. 10ళీ రోజుల పాటు జరిగిన ఈ తరగతులు సోమవారం ముగుస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా శిక్షణా తరగతులు జరిగాయి. గాంధేయ పద్ధతిలో తరగ తులు నిర్వహించారు. ఈ సందర్భంగా రాట్నం వడకడాన్ని డీసీసీ అధ్యక్షులు నేర్చుకున్నారు. ముఖ్యంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (మన్రేగా) కార్మికులతో కలసి పనిచేసి వారి కష్టసుఖాలను నేరుగా తెలుసు కున్నారు. డీసీసీ అధ్యక్షుడు బీర్ల ఐలయ్య, అత్రం సుగుణ తదితరులు కూలీలతో పాటు గుంతలు తవ్వడం, చదును చేయడం తదితరు పనులు చేయడం విశేషం.

### మాజీ మావోలతో రాహుల్ భేటీ?

ఈ పర్యటనలో ఇటీవల ప్రభుత్వం ఎదుట లొంగిపోయిన మాజీ మావో యిస్టులతో రాహుల్ గాంధీ భేటీ అవుతారనే ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ వర్గాలు ధ్రువీకరించనప్పటికీ, ఒక వేళ రాహుల్ గాంధీ ఓకే చెబితే అప్పటికప్పుడు భేటీ ఏర్పాట్లు జరుగుతున్నాయని పార్టీనేత ఒకరు చెప్పారు ఈ పర్యటనలోనే నామినేటెడ్, రాజ్యసభ అభ్యర్థిత్వాలు చర్చకు రావచ్చని సమాచారం.

# ఉపాధ్యాయుల ఆత్మగౌరవం దెబ్బ తీసే ప్రయత్నం..

### విద్యాకమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేస్తాం : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్ :** రెండేళ్ల రెండు నెలల రేవంత్ పాలనలో విద్యా వ్యవస్థ మీద కుట్రలు జరుగుతున్నాయి. మూడు రోజుల క్రితం విద్యాకమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సీఎంకు విద్యా విధానం మీద నివేదిక ఇచ్చారు. మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తే విద్యాకమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేస్తామని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల ఆత్మగౌరవం దెబ్బ తీసే ప్రయత్నం ఈ రిపోర్టులో జరిగింది . లక్షా 70 వేల మంది ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీశారని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. ఉపాధ్యాయుల జీతాలను విద్యాకమిషన్ కాదు నిర్ధారించాల్సింది. పీఆర్సీ నిర్ణయించాలి ...ఒళ్ళంతా విషం నింపుకుని ఆకునూరి మురళి ఈ రిపోర్ట్ తయారు చేశారు. ఏ మాత్రం సమీక్షించకుండా పదేళ్ల కేసీఆర్ పాలన లో విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిందని మురళి ఎలా అంటారు ?..లక్షా 70 వేల మంది ఉపాధ్యాయులకు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి. విద్యుత్ కమిషన్ కాళేశ్వరం కమిషన్ లతో కేసీఆర్ కృషిని తక్కువ చేసే ప్రయత్నం చేశారు .ఇపుడు విద్యాకమిషన్ రిపోర్ట్ తో కేసీఆర్ ప్రతిష్టను దెబ్బ తీసే కుట్ర చేశారు. 7900 కోట్లతో మన ఊరు మనబడి కార్యక్రమం తో 25 వేల స్కూళ్లను కేసీఆర్ బాగు చేశారు. గురుకులాల గురించి కేసీఆర్ హయాంలో జరిగిన కృషిని వేరే చెప్పనక్కర్లేదు . మెడికల్ కాలేజీలు ,నర్సింగ్ కాలేజీలు, స్పోర్ట్స్ అకాడమీలు ఇలా ఎన్నో కేసీఆర్ హయంలో ప్రారంభించిన విషయం ఆకునూరి మురళికి కనిపించలేదా..? విద్యావ్యవస్థ కు రాజకీయాలు జత చేయొద్దని మురళి అంటూనే కేసీఆర్ ను ఎందుకు విమర్శిస్తున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పీఆర్సీ ద్వారా ఉపాధ్యాయ, ఉద్యోగులకు భారీగా జీతాలు పెంచిన ఘనత కేసీఆర్‌దన్నారు.ల ఉపాధ్యాయుల జీతాలు పెంచకుండా రేవంత్ రెడ్డి విద్యా కమిషన్‌తో రిపోర్టు ఇప్పించుకున్నారు. ఉపాధ్యాయులకు టెస్టులు పెట్టి ప్రమోషన్లు ఇవ్వాలని మురళి రిపోర్టు ఇచ్చారు. ఐఏఎస్, ఐపిఎస్‌ల ప్రమోషన్లకు టెస్టులు వద్దా.. ?విద్యావ్యవస్థలో ఉన్నత ప్రమాణాలు రావాలంటే ఉపాధ్యాయుల జీతాలు గౌరవప్రదంగా ఉండాలి. ఈ మాటే మేధావులు ఏంతో మంది చెప్పారు..ఇది నిచ్చెన మెట్ల సమాజమని మురళికి తెలియదా..? ఇంజినీరింగ్ ఎంట్రన్స్ రద్దు చేసి ఇంటర్ మార్కుల ద్వారా అడ్మిషన్లు ఇవ్వాలని కమిషన్ ఎలా చెబుతుంది ?ఇంటర్ మార్కుల ద్వారా ఇంజినీరింగ్ సీట్లు అంటే నష్టపోయేది గ్రామీణ ప్రాంత విద్యార్థులు కాదా.. ? కార్పొరేట్ కళాశాలలకు ఈ సిఫార్సు మేలు కలిగించదా ?...ఫీజు రీ ఎంబెర్స్ మెంట్ రద్దు చేయాలని కమిషన్ రిపోర్ట్ ఇచ్చింది.

### మురళికి అప్పగించిన బాధ్యత ఏమిటీ..? ఆయన చేసిందేమిటీ.. ?

విద్యాకమిషన్ రిపోర్టులో సిరిసిల్లలో గురుకులాల ఫోటోలు పెట్టారు. గౌలి దొడ్డి ఎక్సలెన్స్ స్కూల్ ను విద్యా కమిషన్ సందర్శిస్తే వాస్తవాలు తెలిసేవి...ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఎందుకు..? ఏ సంక్షేమ గురుకులం అయినా అన్ని వర్గాల విద్యార్థులు కేసీఆర్ హయాంలో ఏమీ చేయకుంటే ఆ ఫోటోలు ఎలా పెట్టారు.. ? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటు అనేది లోప భూయిష్ఠమైన విధానం ..అన్నీ బంద్ చేస్తామనే విద్యాకమిషన్ రిపోర్ట్ ఇచ్చింది .ఇట్లా అయితే విద్యా ప్రమాణాలు ఎలా మెరుగుపడతాయి..? ప్రభుత్వ డబ్బును కేసీఆర్‌ను తిట్టడానికి ఎలా దుర్వినియోగం చేస్తారు..? ఎంఈఓలు, డీఈఓలను డైరెక్ట్ గా రిక్రూట్ చేస్తే ప్రమోషన్లు ఎలా చేస్తారు.. ? విద్యా వ్యవస్థలో ఖర్చు ఎట్లా తగ్గించాలని రిపోర్ట్ ఇచ్చినట్టుంది. మురళికి అప్పగించిన బాధ్యత ఏమిటీ..? ఆయన చేసిందేమిటీ.. ?. గౌలి దొడ్డి ఎక్సలెన్స్ స్కూల్ ను విద్యా కమిషన్ సందర్శిస్తే వాస్తవాలు తెలిసేవి ...ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఎందుకు ..? ఏ సంక్షేమ గురుకులం అయినా అన్ని వర్గాల విద్యార్థులు ఉంటారు .ఇంకా ప్రత్యేక ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఎందుకు.. ? బీసీ సంక్షేమ , ఎస్సీ , మైనారిటీ సంక్షేమ శాఖలు ఎందుకు ? ఒక్కటే ఇంటిగ్రేటెడ్ సంక్షేమ శాఖ పెట్టకపోయారా ? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. ...మంత్రులు ఎందుకు ఒక ముఖ్యమంత్రి దగ్గరే అన్ని శాఖలు పెట్టండి ...ప్రీ ప్రైమరీ స్కూళ్ల పేరుతో అంగన్ వాడీ సెంటర్లను బంద్ పెట్టే కుట్ర జరుగుతోంది .. ...నేషనల్ ఎడ్యుకేషన్ పాలసి ని విద్యా కమిషన్ కాపీ పేస్ట్ చేసింది ...విద్యా కమిషన్ సిలబస్ గురించి ఎందుకు మాట్లాడలేదు ...అర్థం పర్థం లేని సిఫార్సులతో ఉన్న ఈ విద్యాకమిషన్ రిపోర్టు ను చెత్త బుట్టలో వేయాల్సిందే ...సీఎం రేవంత్ రెడ్డి నెలకోసారి విద్యా శాఖ పై రివ్యూ చేస్తే సాధించిందేమిటి ?గురుకులాల్లో దారుణమైన పరిస్థితులు ఎందుకుంటాయి ? ...విద్యావ్యవస్థను కమిషన్ భుజాల మీద తుపాకీ పెట్టి రేవంత్ రెడ్డి కాల్చాలనుకుంటున్నారు ..ఈ కమిషన్ రిపోర్టు అమలయితే తెలంగాణ విద్యావ్యవస్థ వెనక్కి పోవడం ఖాయమన్నారు.

# బాబ్లీ ప్రాజెక్టు ద్వారా తెలంగాణకు నీటి విడుదల

గోదావరి నదిపై నిర్మించిన మహారాష్ట్రలోని అక్రమ ప్రాజెక్టు బాబ్లీ నుంచి మహారాష్ట్ర -- తెలంగాణ ఇరిగేషన్ అధికారులు దిగువకు 0.60 టీఎంసీల నీళ్లను వదిలిపెట్టారు. ఏటా వేసవికాలంలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు బాబ్లీ గేట్లను ఎత్తి దిగువకు నీళ్లు పంపిణీ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయి.మార్చి 1వ తేదీన గేట్లు ఎత్తాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నందున ఈ మేరకు ఆదివారం ఉదయం బాబ్లీ ప్రాజెక్టు దిగువ గోదావరి నదిలోకి నీళ్లను వదిలారు. ఈ జలాలు ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టుకు చేరుకోనున్నాయి. ఎస్ఆర్ఎస్పీ, మహారాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారులు, కేంద్రజల వనరుల సంఘం అధికారుల సమక్షంలో గేట్లను ఎత్తివేసి నీటిని విడుదల చేశారు.



# ఇది బుల్డోజర్ ప్రభుత్వం

### విధ్వంసమే కాంగ్రెస్ విధానం
### రియల్ దందా కోసమే పేదల ఇళ్లు కూల్చుతున్నారు
### డబ్బు సంచులకు ఆశపడి రాహుల్ గాంధీ నోరు మెదపడం లేదు
### మూసీ దండి మార్చ్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్ :** కాంగ్రెస్ పాలనలో ప్రజల ఆస్తులకు అభద్రత ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పంపిస్తున్న డబ్బుల మూటలకు ఆశపడి రాహుల్ గాంధీ నోరు మెదపడం లేదని దుయ్య బట్టారు. కేంద్రంలో బుల్డోజర్ పాలన ఉందని బహిరంగంగా ఆరోపిస్తున్న రాహుల్ గాంధీకి పేదల ఇళ్లపైకి రేవంత్ రెడ్డి పంపిస్తున్న బుల్డోజర్లు, కూల్చుతున్న ఇళ్లు, ఆక్రమి స్తున్న భూములు కనిపించడం లేదా అని నిలదీశారు. రేవంత్ రెడ్డి బుల్డోజర్ పాలనకు బుద్ధిచెప్పేందుకు ప్రజలంతా సంఘటితం కావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన అంటే ప్రజలను దోచుకోవడమేనా అని కాంగ్రెస్ సర్కార్ విధానాలా అని నిలదీశారు. మూసీ ప్రాజెక్టు పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజల కోపాగ్నిలో భస్మం కాకతప్పదని హెచ్చరించారు. రేవంత్ రెడ్డికి

తెలిసిన పాలన కేవలం ఇండ్లను కూలగొట్టడం, భూములు ఆక్రమించడం రియల్ ఎస్టేట్ దందా చేయడం, దానికోసం పేదల జీవితాలను పూర్తిగా నాశనం చేయడమే అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మూసీ పరివాహక ప్రాంతాల్లో ఇళ్లు కోల్పోయిన పేదలను ఓదారుస్తూ కెటీఆర్ మూసీ దండి మార్చ్ చేశారు. సుమారు మూడున్నర కిలో మీటర్లు పాదయాత్ర చేసి నిర్వాసితులకు బాసటగా నిలిచారు. ఈ యాత్రలో పసిపిల్ల నుంచి వృద్ధులవరకు కేటీఆర్ వెంట నడిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండుసంవత్సరాల పాటు మూసీ బాధితులు తమ భూములను, అపార్ట్మెంట్లను కాపాడుకునేందుకు చేసి పోరాటానికి బిఆర్ఎస్.వాసటగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం. అధికారంలోకి రాగానే మూసీ కోసం ఎవరి భూములు, ఇళ్లు పోకుండా చర్యలు తీసుకోనున్నట్లు హామీ ఇచ్చారు. మూసీ సమీపంలోని అపార్ట్మెంట్ వాసులు, కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ ఎన్ని రకాలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసినా, వేడుకున్నా, చివరికి పసిపాపల పట్ల కనికరం చూపాలని కోరినా, కర్కశంగా ఇళ్లను ఖాళీ చేయిస్తూ, బెదరింపులకు దిగుతూ విధ్వంసానికి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అద్భుతమైన ప్రగతి భవన్ సిద్ధంగా ఉన్నా దాన్ని కాదని చెప్పి రూ. 200 పోస్టుతో రేవంత్ రెడ్డి తనకంటూ ఒక నివాసం నిర్మించుకుంటున్నారు. ఫైర్ అయ్యారు. రేవంత్ చెబితో పాటు ఆయన అన్నదమ్ములకు నూ వందల కోట్ల ఇళ్లుకావాలి కానీ పేదలు, మధ్యతినగతి వారికి ఇళ్లు, ఇవాల్మిట్ ఉండకుండా ఎందుకు ఈ విధ్వంసం అని కేటీఆర్ ప్రశ్నించారు.

### కేటీఆర్ పాదయాత్రకు భారీ స్పందన

మూసీ పరివాహక ప్రాంతాల్లోని కేకే నగర్, హైదర్ షా నగర్, రాజేంద్ర నగర్ పరిధిలోని ప్రాంతాలు, మధు పార్కు రిడ్జ అపార్ట్ మెంట్ పరిసరాల్లో కేటీఆర్ చేసిన మూసీ దండి మార్చ్ కు భారీ స్పందన వచ్చింది. అడుగడుగున బాధితులను ఓదారుస్తూ కేటీఆర్ ముందుకు కదిలార్డు బాధితులతో పాటు సామాన్య ప్రజలు అధిక సంఖ్యలో పాదయాత్రలో పాల్గొన్నారు. బాధితులు తమ గోడును కేటీఆర్కు విన్న వించుకున్నారు. దశాబ్దాల తరబడి ఇళ్లు కటుకున్ని జీవిస్తున్న మాఇళ్ళను రేవంత్ రెడ్డి కూల్చేయించారని బోరున విలపించారు. దారిపొడుగునా ఇళ్లుకోల్పోయిన బాధితులు కన్నీటి పర్యంతం అయ్యారు. సేవ్ మూసీ, సేవ్ హోమ్స్ వివాదాలతో పక్షార్థులు ప్రదర్శించారు. కేటీఆర్ పాదయాత్రకు ప్రజలు స్వచ్ఛందంగా గులాబీ జెండాలతో స్వాగతం పలికారు. కేటీఆర్ మూసీ దండి మార్చ్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సవితా ఇంద్రారెడ్డి. మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి, బ్రిఆర్ఎస్ నాయకుడు పటోళ్ళ కార్తీక్ రెడ్డితో పాటుగా స్థానిక్ నాయకులు పాల్గొన్నారు.

# అణు పరీక్షల ధీశాలి వాజపేయి

### ఓటమిని కూడా హుందాగా స్వీకరించిన నిజమైన నాయకుడు
### పదవుల కోసం ఏనాడూ రాజీపడలేదు
### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు



**ఉమ్మడి ఖమ్మం :** మాజీ ప్రధా సమంత్రి అటల్ బిహారీ వాజపేయి కేవలం ఒక రాజ కీయ నాయకుడు మాత్రమే కాదని, అద్భుతమైన వర్త, రచయిత, కవి, ప్రజాస్వామ్యవాది, గొప్ప దేశభక్తుడు అని మాజీ ఉ పరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కొనియాడారు. ఆదివారం ఖమ్మంలో జరి గిన వాజపేయి శతజయంతి పుస్తకావిష్కరణ సభలో ముఖ్యఅతిధిగా మాట్లాడుతూ, పదవులకోసం పీఠాల కోసం వాజ్పేయి ఎప్పుడూ రాజీపడలేదని, ఓటమిని సైతం అత్యంత హుందాగా స్వీకరించిన గొప్ప వ్యక్తిత్వం' ఆయన సొంతం అని స్పష్టం చేశారు. స్వచ్ఛమైన మన సుతో దేశసేవ చేయాలని ఆకాంక్షించిన గొప్పనాయకు డు ఆయన అని ప్రశంసించారు. వాజపేయి హయాం లోనే దేశవ్యాప్తంగా స్వర్ణ చతుర్భుజి రహదారుల నిర్మా ణం, గ్రామీణ రహదారుల అనుసంధానం. సమాచార ప్రసార రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని గుర్తుచేశారు. ప్రపంచ దేశాల ఆంక్షలను ఏమాత్రం లెక్కచేయకుండా రాజీలేని ధోరణితో పోఖ్రాన్ అణు పరీక్షలు నిర్వహించిన ధీశాలి వాజపేయి అవి ఉద్ఘాటిం చారు. దేశంలో ఒకే విధానం ఉండాలనే శ్యామప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా కాశ్మీర్లో కల్పిస్తు న్న ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేయడం ఒకగొప్ప చారిత్ర క ఘట్టం అని అభివర్ణించారు. వాజపేయి పాలనాద క్షత, నిస్వార్థసేవ నేటి తరానికి ఆదర్శం కావాలని ఆకాం క్షించారు. గతంలో జనసంఘ్, కమ్యూనిస్ట్, కాంగ్రెస్,

### అటల్ జీకి అక్షర నీరాజనం కవితా సంకలనం అవిష్కరణ

ముప్పవరపు వెంకయ్యనాయుడు గారు స్వతంత్ర పార్టీ వంటి రాజకీయ పక్షాలకు ఒక నిర్దిష్టమై న సిద్ధాంతం ఉండేదని, నేటి రాజకీయాల్లో ఆ సిద్ధాం తాలు పూర్తిగా లోపించాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు కేవలం అవకాశవాదంతో పక్షాలు మారుతున్నారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. కులం కన్నా గుణం మిన్న అని స్పష్టం చేస్తూ రాజకీయా ల్లో కులం, ధనం, మతం, నేరచరిత్ర ఆధారంగా కాకుం డా నాయకుడి వ్యక్తిత్వం, సామర్థ్యం, యోగ్యత, ప్రవ ర్తన చూసి ప్రజలు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రలోభాలకు లొంగకుండా సరైన నాయకులను ఎన్ను కున్నప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని సూచిం చారు. ప్రస్తుత ప్రసార మాధ్యమాలు కేవలం వివాదా లకు ఇస్తున్న ప్రాధాన్యత సమాజానికి మేలు చేసే మంచి విషయాలకు ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఇంట్లో పిల్లలు తప్పనిసరిగా మాతృభాష లోనే మాట్లాడాలని సూచించారు. హిందుత్వం అంటే ఒక ఇరుకైన మతం కాదని, ఎవరినీ ద్వేషించని ఒకగొ ప్ప జీవన విధానం, అత్యంత విశాలమైన సంస్కృతి అని ఆయన వివరించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నార పురాజు రాంచంద్రరావు మాట్లాడుతూ మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజపేయిని అన్ని రాజకీయ పక్షాల నాయకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వాజ్ పేయి మాటలు, ప్రసంగాల స్ఫూర్తితో ఎంతో మంది యువత రాజకీయాల్లోకి సాహిత్యంలోకి వచ్చారని తెలిపారు. వాజపేయి ఒక గొప్ప కవి అని, ఆయన రాసిన గీతాలను ప్రముఖ గాయకుడు జగ్జీత్ సింగ్ పాడారని గుర్తుచేశారు. కవితా సంకలనాన్ని తీసుకువచ్చిన ఖమ్మం వాసి వెంకటేశ్వరరావును ప్రత్యే కంగా అభినందించారు. వాజ్పేయి శతజయంతి ఉత్స వ కమిటీ జిల్లా అధ్యక్షులు దుద్దుకూరి వెంకటేశ్వర రావు, మందడపు ప్రభాకర్ రెడ్డితోపాటులో సామాజిక సమరసత జాతీయ కళా విభాగంజిస్వీనర్, రిటైర్డ్ ప్రొ ఫెసర్ జప్పల ప్రసాద్, ప్రొఫెసర్ కసిరెడ్డివెంకటరెడ్డి, జై కలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, బీజేపీ రోశాది వారి దేవకి భాస్కరరావు జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, కొండపల్లి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నాడు..

# పదో తరగతిలో మంచి మార్కులొస్తే ఐప్యాడ్ గిఫ్ట్ ఇస్తా..

### విద్యార్థులకు హరీశ్‌రావు ఆఫర్

మంచి మార్కులు సాధిస్తే ఐప్యాడ్ గిఫ్ట్‌గా ఇస్తానని పదో తరగతి విద్యార్థులకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు సూచించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు విజయీభవ ప్రేరణ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ స్థితిని, గతిని మార్చేది పదో తరగతి అని విద్యార్థులతో అన్నారు. పదో తరగతి మంచి మార్కులతో పాసైతేనే మీ రాత మారుతుందని స్పష్టం చేశారు.మీ మైండ్‌లో మ్యాటర్ ఉంటే చాలదని.. మీ హ్యాండ్‌లో పవర్ ఉండాలని పదో తరగతి విద్యార్థులకు హరీశ్‌రావు తెలిపారు. చేతి రాత బాగుండాలని.. అప్పుడే మీ తల రాత బాగుంటుందని పేర్కొన్నారు. మీ చేతుల్లోనే మీ



భవిష్యత్తు ఉంటుందని అన్నారు. రాష్ట్రమంతా వస్తున్న బాసర ట్రిపుల్ ఐటీ సీట్లు ఒక ఎత్తు.. మన సిద్దిపేట స్టూడెంట్స్ కు వస్తున్న సీట్లు ఒకెత్తు అని వ్యాఖ్యానించారు. సిద్దిపేట అన్నింట్లో ఆదర్శంగా ఉంది.. పది ఫలితాల్లో ఫస్ట్ రావాలన్నదే నా తపన అని చెప్పారు. ఈ ఏడాది పది ఫలితాలలో సిద్దిపేటకు మొదటి స్థానం తెచ్చి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని సూచించారు.

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
సోమవారం 2 మార్చి 2026


# దుబాయ్లో చిక్కుకుపోయిన పూనే విద్యార్థులు

## కీలక ప్రకటన చేసిన స్కూల్ యాజమాన్యం

**న్యూఢిల్లీ:** స్టడీ విజిట్ కోసం ఇండియా నుంచి దుబాయ్ వెళ్లిన కొందరు విద్యార్థులు అక్కడే చిక్కుకుపోయారు. పూనేకు చెందిన 84 మంది విద్యార్థులు ఇటీవల స్టడీ విజిట్లో భాగంగా దుబాయ్ వెళ్లారు. అయితే, ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో దుబాయ్లోనే చిక్కుకుపోయారు. ప్రస్తుతం దుబాయ్పై ఇరాన్ దాడి చేస్తున్న సంగతి తెలిసిందే. ఆదివారం కూడా దాడులు కొనసాగుతున్నాయి. దీంతో అక్కడి ఎయిర్పోర్టుల్ని మూసివేశారు. ఫలితంగా విమానాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ కారణంగా పలువురు భారతీయులు దుబాయ్లో చిక్కుకుపోయారు. ఇందులో సినీ తారలు, క్రీడాకారులు, వ్యాపారవేత్తలు సహా సాధారణ ప్రజలు, టూరిస్టులు ఉన్నారు. వారిలో పూనేలోని ఒక పాఠశాలకు చెందిన 84 మంది విద్యార్థులు ఉన్నారు. అయితే, ఈ అంశంపై స్కూల్ యాజమాన్యం స్పందించింది. విద్యార్థుల బృందమంతా ప్రస్తుతానికి క్షేమంగానే ఉన్నారని, ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని ప్రకటించింది. వీలైనంత త్వరగా విద్యార్థుల్ని ఇండియా తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపింది. విదేశీ వ్యవహారాల శాఖ, దుబాయ్లోని భారతీయ రాయబార కార్యాలయం కూడా విద్యార్థుల బృందాన్ని సంప్రదించింది. అలాగే కేంద్ర పౌరవిమానయాన శాఖ కూడా ఈ అంశంపై దృష్టి సారించింది. పరిస్థితి సద్దుమణిగి, విమానాల రాకపోకలు ప్రారంభమైన వెంటనే విద్యార్థుల్ని తీసుకొస్తామని తెలిపాయి. ప్రస్తుతం దుబాయ్పై ఇరాన్ దాడి చేస్తుండటంతో అక్కడి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

# బ్యాంకు ఉద్యోగిని కరిచిన కుక్క

## రేబిస్ భయంతో ఆత్మహత్య

**ముంబై:** బ్యాంకులో పనిచేస్తున్న ఉద్యోగిని కుక్క కరిచింది. దీంతో అతడు ఒక్క డోస్ యాంటీ రేబిస్ ఇంజెక్షన్ తీసుకున్నాడు. అయితే రేబిస్ సోకినట్లు భయాందోళన చెందాడు. ఇంట్లో ఎవరూ లేనప్పుడు ఆ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. మహారాష్ట్రలోని థానే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కల్యాణ్ ప్రాంతంలో నివసించే 30 ఏళ్ల ఆయుష్ విశ్వనాథ్ అమీన్ గత ఎనిమిది ఏళ్లుగా భారత్ బ్యాంక్ థానే బ్రాంచ్లో పనిచేస్తున్నాడు. కాగా, కొన్ని రోజుల కిందట టిస్గావ్ నాకా ప్రాంతంలో ఆయుష్ కాలుపై కుక్క కరిచింది. ఈ నేపథ్యంలో అతడు ఒక డోసు యాంటీ–రేబిస్ ఇంజెక్షన్ మాత్రమే తీసుకున్నాడు. అయితే తనకు రేబిస్ సోకినట్లు ఆందోళన చెందాడు. మరోవైపు కొన్ని రోజులుగా ఆయుష్ ప్రవర్తనలో మార్పులను కుటుంబ సభ్యులు గమనించారు. అయితే ఫిబ్రవరి 22న ఇంట్లో ఎవరూ లేని సమయంలో అతడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఖమేనీ మృతికి సంతాపంగా.. ఢిల్లీలోని ఇరాన్ ఎంబసీలో జెండా అవనతం

**న్యూఢిల్లీ:** అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో ఇరాన్ సుప్రీం కమాండర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించారు. ఈ నేపథ్యంలో భారత రాజధాని ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయంపై ఉన్న ఆ దేశ జెండాను సగానికి అవనతం చేశారు. ఖమేనీ మరణం పట్ల ఇరాన్ ఎంబసీ ఈమేరకు సంతాపం తెలియజేసింది. అమెరికా సహాయంతో ఇజ్రాయెల్ చేస్తున్న దాడులను ఖండించింది. కాగా, అమెరికా– ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతుండటంతో ఇరాన్ తన పౌరులకు పలు సూచనలు జారీ చేసింది. పౌరులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపింది. ఇరాన్ ప్రజల ముఖ్యమైన అవసరాలను తీర్చడానికి ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొంది. ప్రాథమిక నిత్యవసరాల సరఫరాపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వెల్లడించింది. మరోవైపు దాడుల నేపథ్యంలో స్కూల్స్, యూనివర్సిటీలను ఇరాన్ మూసివేసింది. అయితే బ్యాంకులు యథావిధిగా పనిచేస్తాయని తెలిపింది. ప్రభుత్వ కార్యాలయాలు ప్రస్తుతం 50 శాతం సామర్థ్యంతో పనిచేస్తాయని ఇరాన్ ఎంబసీ ఒక ప్రకటనలో పేర్కొంది.

# పాకిస్తాన్లో హింసాత్మకం

## యూఎస్ కాన్సులేట్ వద్ద ఆందోళన

## ఖమేనీ అనుకూలుర నినాదాలు

## ఆందోళనకారులపై కాల్పులు..21 మంది మృతి

## ఆదివారం వందలాది మంది ప్రదర్శనకారులు (ప్రో-ఖమెనీ, ప్రో-ఇరాన్

**న్యూఢిల్లీ:** ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణం తర్వాత పాకిస్తాన్లోని షియాల్లో ఆగ్రహం వ్యక్తమైంది. వీరంతా అమెరికా, ఇజ్రాయెల్పై వ్యతిరేక నినాదాలతో రోడ్లపైకి వచ్చారు. కరాచీలోని యునైటెడ్ స్టేట్స్ కాన్సులేట్ వద్ద ఈ ఆందోళనలు అత్యంత హింసాత్మకంగా మారాయి. (గ్రూప్స్) కాన్సులేట్ వద్ద గుమికూడారు. వారు అమెరికా–ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ, యాంటీ–యుఎస్, యాంటీ–ఇజ్రాయెల్ స్లోగన్లు చేస్తూ రాళ్లు, కర్రలు విసిరారు. కొందరు కాన్సులేట్ బాహ్య గోడలు దాటి లోపలికి ప్రవేశించే ప్రయత్నం చేశారు. కొన్ని భాగాలకు అగ్గి పెట్టారు. పోలీస్ పోస్టు కాల్చారు. ప్రదర్శనకారులు రిస్ట్రిక్టెడ్ ఏరియాల వైపు వెళ్తుంటే కాన్సులేట్ సెక్యూరిటీలో ఉన్న యునైటెడ్ స్టేట్స్ మెరైన్ సెక్యూరిటీ పర్సనల్ ఫైర్ చేశారు. ఇది భారీ హింసకు దారితీసింది. స్థానిక మీడియా, హాస్పిటల్ సోర్సెస్ ప్రకారం కనీసం 21 మంది ప్రదర్శనకారులు మరణించారు. 30 మందికి పైగా గాయపడ్డారు. ఎడ్డీ, ఫౌండేషన్ రెస్క్యూ సర్వీస్ స్పోక్స్పర్సన్ ముహమ్మద్ అమీన్ ప్రకారం, చాలా మృతదేహాలు సివిల్ హాస్పిటల్కు తరలించబడ్డాయి, ప్రదర్శనకారులు మై కొలాచి రోడ్ నుంచి సుల్తానాబాద్ వరకు మార్చ్ చేశారు. ఇది పాకిస్తాన్లోని లాహోర్, ఇస్లామాబాద్, మల్టాన్ వంటి ఇతర నగరాల్లో క రీడా ఆందోళనలకు దారితీసింది.



# అమెరికా–ఇజ్రాయెల్ దాడుల్లో ఖమేనీ మృతి

## ధ్రువీకరించిన ఇరాన్ ప్రభుత్వం

## 40 రోజులు సంతాప దినాలు, 7 రోజులు సెలవులు

## ప్రతీకారం తీర్చుకుంటాం.. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ ప్రకటన

## తిరగబడితే మరింత దెబ్బతీస్తాం-- ఇరాను ట్రంప్ హెచ్చరిక

## ఖమేనీ మృతి చరిత్రాత్మకం.. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు వ్యాఖ్య

## ఖమేనీ హత్య మానవత్వానికి కళంకం..

## రష్యా అధ్యక్షుడు పుతిన్ పోస్ట్

## ట్రంప్కు కన్నీళ్లతో ఇరాన్ యాంకర్ శాపనార్థాలు

## ఖమేనీ మృతిపై ఆనందోత్సవాలు, నిరసనలు



**న్యూఢిల్లీ:** తమ సుప్రీం లీడర్ అయతోల్లా అలీ ఖమేనీ యుఎస్–ఇజ్రాయెల్ దాడుల్లో మరణించినట్లు ఇరాన్ ప్రభుత్వం ధృవీకరించింది. ఇది శనివారం ఉమ్మడి అమెరికా–ఇజ్రాయెల్ సైనిక దాడుల్లో జరిగింది. ఇరాన్ స్టేట్ మీడియా ద్వారా ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించిం ది. ఖమేనీ (86 సంవత్సరాలు) తన కార్యాలయంలో ఉండగా ఇజ్రాయెల్ ఎయిర్స్ట్రాక్ మ-రణించారని వివిధ అంతర్జా తీయ మీడియా సంస్థలు (వాషింగ్టన్ పోస్ట్, సిఎన్ఎన్, అల్ జజీరా, బిబిసి, ఎన్పీఆర్, రాయిటర్స్ మొదలైనవి) నివేదిం చాయి. ఈ దాడుల్లో ఇరాన్ సీనియర్ మిలిటరీ లీడర్లు, ఐఆర్ జీసీ కమాండర్లు సహా చాలా మంది మరణించారు. ఇరాన్ ప్రెసిడెంట్ మసౌద్ పెజెష్కియాన్ ఈ దాడులను ముస్లింలపై ఓపెన్ డిక్లరేషన్ ఆఫ్ వార్ గా అభివర్ణించారు. ప్రతీకారం తీర్చుకునే హక్కు ఉందని ప్రకటించారు. ఇరాన్ ప్ర భుత్వం ఖమేనీ మరణాన్ని షహీద్ (వీర మరణం)గా పేర్కొంటూ 40 రోజుల పాటు జాతీయ సంతాప దినాలను ప్రకటించింది. 7 రోజుల పబ్లిక్ హాలిడేలు ఇచ్చింది. ఈ మోర్నింగ్ పీరియడ్ ఇస్లామిక్ సంప్రదాయాల ప్రకారం జరుగుతుంది, ఇందులో పబ్లిక్ సెరిమోనీలు, ఫ్లాగ్స్ హాఫ్–మాస్టో ఉ ంచడం, ప్రార్ధనలు, మౌర్నింగ్ ఈవెంట్స్ ఉంటాయి. టెహ్రాన్, ఇతర నగరాల్లో ప్రజలు బ్లాక్ దుస్తులు ధరించి ఏడుస్తూ, దుఃఖం వ్యక్తం చేశారు. ఖమేనీ కుటుంబ సభ్యులు కూడా ఈ దాడుల్లో మరణించినట్లు కొన్ని నివేదికలు తెలియజేశాయి. ఈ ఘటన తర్వాత ఇజ్రాయెల్, యుఎస్ బేస్లపై ఇరాన్ మిస్సైల్, డ్రోన్ దాడులు చేసింది. ఇజ్రాయెల్ కూడా టెహ్రాన్‌పై మరిన్ని దాడులు కొనసాగిస్తోం. ది. . అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ దాడులను సమర్థి స్తూ. ఖమేనీని హిస్టరీలో అత్యంత ఈవిల్ పర్సన్స్ లో(చరిత్రలో అత్యంత దుర్మార్గమైన వ్యక్తుల్లో) ఒకరిగా పేర్కొన్నారు. ఇరాన్ ప్రతీకారం చేయకూడదని హెచ్చరిం చారు. ఇంతకు ముందెన్నడూ చూడని శక్తితో స్పందిస్తామని హెచ్చరించారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు దీనిని చరిత్రాత్మకంగా పేర్కొన్నారు.

### తాత్కాలిక సుప్రీమ్ అయతొల్లా అలీరెజా

**ముగ్గురితో ఆపద్ధర్మ లీడర్షిప్ కౌన్సిల్**

**అలీరెజాతో పాటు అధ్యక్షుడు మసౌద్ పెజిష్కియాన్,**

**సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఘోలామ్ హుసేన్ పర్యవేక్షణ**

**కొత్త సుప్రీంలీడర్ ఎన్నికయ్యేవరకు పగ్గాలు**

న్యూఢిల్లీ: సీనియర్ క్లెరిక్ ఖమేనీ హత్య తర్వాత ఇరాన్ ఆపద్ధర్మ సుప్రీం లీడర్గా సీనియర్ మతగురువు ఆయ తోల్లా అలీరెజా అరాఫీ నియ మితు లయ్యారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతోల్లా అలీ ఖమేనీ యుఎస్–ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో మరణిం చిన తర్వాత ఆదివారం ఆపద్ధర్మ లీడర్ షిప్న ఇరాన్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇరాన్ రాజ్యాంగంలో ఆర్టిక ల్ 111 ప్రకారం, సుప్రీం లీడర్ మరణం తర్వాత తాత్కాలికంగా ముగ్గురు సభ్యుల కౌన్సిల్ (లీడర్షిప్ కౌన్సిల్) ఏర్పడింది. అసెంబ్లీ ఆఫ్ ఎక్స్పర్ట్స్ (88 మంది మతగురువులతో కూడిన మండలి) కొత్త సుప్రీం లీడర్ను ఎన్నిక చేసే వరకు ఈ కౌన్సిల్ సుప్రీం లీడర్ అధికారాలన: తాత్కాలికంగా నిర్వహిస్తుంది.

### ట్రంప్కు ఇరాన్ టీవీ యాంకర్ శాపనార్థాలు

న్యూస్ యాంకర్ లైవ్ బ్రాడ్కా ఇరాన్ స్టేట్ టెలివిజన్లో ఒక స్టో సుప్రీం లీడర్ అయతోల్లా అలీ ఖమేనీ మరణాన్ని ప్రకటిస్తూ భావోద్వేగంతో కన్నీళ్లుపెట్టు కున్నారు. ఇరాన్ స్టేట్ మీడియా అధికారికంగా ఖమెనీ మరణాన్ని ధృవీకరిం చిన సమయంలో ఈ భావోద్వేగ దృశ్యం లైవ్లో చూప బడింది. యాంకర్ లైవ్లో అల్లాహు అక్బర్. అల్లాహు అక్బర్. గాఢ దుఃఖంతో ఇరాన్ జాతికి ప్రకటిస్తున్నాం – ఇస్లామిక్ రెవల్యూషన్ సుప్రీం లీడర్ గ్రాండ్ అయతోల్లా అలీ ఖమేనీ యునైటెడ్ స్టేట్స్, జియోనిస్ట్ రెజిమ్ సంయుక్త క్రిమినల్ దాడిలో షహీద్ (అమరుడు) అయ్యారు అని ప్రకటించారు. ఈ మాటలు చెపే యాంకర్ అగు పన్నీరు పెట్టుకుని ఏడ్చారు. భావప్పోయింది. పదేపదే రాబోతోంది... ప్రతీకారంత్వర లోనే జరుగుతుంది అని కోపంగా, దుఃఖంగా ప్రకటించారు. ట్రంప్ ఎన్నడూ ఎవరూ చెల్లించని మూల్యం చెల్లిస్తాడు... జియోనిస్టులు, క్రిమినల్స్ అందరూ మూల్యం చెల్లిస్తారు అని హెచ్చరించారు. యాంకర్ ఇమేనీని ఇమామ్ అలీ లాంటి గొప్ప అమరుడుగా పేర్కొన్నారు. ప్రపంచ డెవిల్స్ (అమెరికా, ఇజ్రాయెల్) ఇప్పుడు ఆనందిస్తున్నా రని, కానీ వ్యతిరే కత బలంగా లేచి ప్రతీకారం తీర్చుకుం టుందని చెప్పారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది.

# రెండోరోజూ క్షిపణుల వర్షం

## పరస్పరం భీకర దాడులు

## ఇరాన్లోని పలు ప్రాంతాల్లో ఇజ్రాయెల్ బాంబు దాడులు

## 27 అమెరికా బేస్లపై ఇరాన్ దాడులు

## దుబాయ్పై బాంబుల డ్రోన్ల దాడి

## దూసుకువెళ్లిన క్షిపణలు

## గజగజ వణికిన టెల్అవీవ్

## అమెరికా యుద్ధనౌక అబ్రహంలింకన్పై క్షిపణులతో దాడి



**న్యూఢిల్లీ:** అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్పై పెద్ద ఎత్తున సైనిక దాడులు చేశాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ అమెనీ మరణించినట్లు ఇరాన్ స్టేట్ మీడియా ధృవీకరించింది. ఈ దాడు లకు ప్రతీకారంగా ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్ జీసీ) మధ్యప్రాచ్యంలోని అమెరికా సైనిక బేస్లపై విస్తృతంగా మిస్సైల్, 177 డ్రోన్ దాడులు చేసింది. ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్జీసీ) ప్రకటన ప్రకారం, వారు మధ్యప్రాచ్యంలోని 27 అమెరికాసైనికబేస్లను లక్ష్యంగా చేసుకుని దాడులు చేశారు. ఇంకా ఇజ్రాయెల్లోని తెల్ నోఫ్ ఎయిర్బేస్, హక్ర్యా మిలిటరీ హెడ్క్వార్టర్స్, టెల్ అవీవ్ లోని ఒక డిఫెన్స్ ఇండస్ట్రియల్ కాంప్లెక్స్ను కూడా టార్గెట్ చేశారు. ఇది ఇరాన్ తరపున ఆరవ తరంగ దాడులుగా పేర్కొన్నారు. ఈ దాడులు బహుశా బాలిస్టిక్ మిస్సైల్స్, హైపర్సోనిక్ మిస్సైల్స్ (ఫత్తాహ్ వంటివి), డ్రోన్ల ద్వారా జరిగాయి. ఇరాన్మీడియా, ఐఆర్జీసీ ప్రకారం ఈ దాడులు చరిత్రలో అత్యంత భయంకరమైన అఫెన్సివ్ ఆపరేషన్ గా వర్ణించారు. అమెరికా బేస్లు ఆ దేశాలకు చెందినవి కారపోయినప్పటికీ వాటిని టార్గెట్ చేస్తున్నామని, ప్రాంతీయ దేశాలపై దాడి చేయాలనే ఉద్దేశ్యం లేదని ఇరాన్ అధికారులు చెప్పారు.

### ప్రధానంగా దాడులు జరిగిన దేశాలు, బేస్లు:

బరార్లో ఆల్ ఉద్దేడ్ ఎయిర్ బేస్ (అమెరికా సెంట్రల్ "మాండ్ ఫార్వర్డ్ హెడ్క్వార్టర్స్)

బహ్రెయిన్లో యుఎస్ నేవీ ఫిఫ్త్ ఫ్లీట్ హెడ్ క్వార్టర్స్

కువైట్లో అలీ అల్ సలేం ఎయిర్ బేస్

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్లో అల్ ధఫ్రా ఎయిర్ బేస్

జోర్డాన్, సౌదీ అరేబియా, ఇరాక్ (ఎర్బిల్ వంటి ప్రాంతాలు), ఒమన్ వంటి దేశాల్లోని అమెరికా బేస్లు, సంబంధిత లక్ష్యాలు.

### ముగ్గురు యూఎస్ సైనికులు మృతి

అమెరికా సెంట్రల్ కమాండ్ (సీఈఎన్టీసీఓఎం) ప్రకారం, ఈ దాడుల్లో ముగ్గురు అమెరికా సైనికులు మ-రణించగా, ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. చాలా మిస్సైల్స్ను ఇంటర్సెప్ట్ చేశారు. కానీ కొన్ని జేసీపై నష్టం జరిగినట్లు నివేదికలు వచ్చాయి. ఉదాహరణకు, ఖతార్ లోని అల్ ఉడ్ బేస్ పైన మిస్సైల్స్ ఇంటర్సెప్ట్ అయ్యాయి, కానీ కొన్ని చోట్ల నష్టం జరిగింది. ఇరాన్ వాదన ప్రకారం 27 బేస్లు హిట్ అయ్యాయి, కానీ అమెరికా, ఇజ్రాయెల్ లేదా ఇతర దేశాలనుంచి పూర్తి ధృవీకరణ లేదు చాలా దాడులు ఇంటర్సెప్ట్ అయ్యాయని, పరిమిత నష్టమే జరిగిందని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. ఈ దాడులు మధ్యప్రాచ్యంలో భారీ ఉద్రిక్తతలకు దారితీశాయి, దుబాయ్ వంటి ప్రాంతాల్లో ఎయిర్పోర్ట్, హై–రైజ్ భవనాలు, ఆయిల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కూడా ప్రభావితమయ్యాయి.

# రోడ్డు భద్రతా సెస్
# భరోసానా? భారమా?

ప్రమాదాల గణాంకాలు ఆందోళనకరం
పారదర్శకతపై ప్రజల ప్రశ్నలు




తెలంగాణ ప్రభుత్వం కొత్తగా రిజిస్టర్ అయ్యే వాహనాలపై 'రోడ్ సేఫ్టీ సెస్' విధించాలని నిర్ణయించింది. ద్విచక్ర వాహనాలపై ₹2,000, కార్లపై ₹5,000, భారీ వాహనాలపై ₹10,000 వరకు ఒకసారి చెల్లించాల్సి ఉంటుంది. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు, భద్రతా చర్యలను బలోపేతం చేయడానికి ఈ నిధులు వినియోగిస్తామని ప్రభుత్వం చెబుతోంది.

లక్ష్యం మంచిదే. కానీ ప్రజల్లో వినిపిస్తున్న ప్రశ్న మరింత లోతైనది

ఈ సెస్ నిజంగా ప్రాణాలను కాపాడుతుందా? లేక ప్రజల జేబులపై మరో అదనపు భారమా?




### గణాంకాలు చెబుతున్న విషాద వాస్తవం

తెలంగాణలో ప్రతి సంవత్సరం సుమారు 20 వేలకుపైగా రోడ్డు ప్రమాదాలు నమోదవుతున్నాయి. ఏడాదికి 7 వేలకుపైగా ప్రాణాలు కోల్పోతున్నారు. రోజుకు సగటున 18 నుండి 20 మంది వరకు తమ ప్రాణాలను కోల్పోతున్నారు. ఈ సంఖ్యలు కేవలం గణాంకాలు కావు ప్రతి సంఖ్య వెనుక ఒక కుటుంబం ఉంది, ఒక జీవితం ఉంది, ఒక భవిష్యత్తు ఉంది. అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్, భద్రతా నియమాల పట్ల నిర్లక్ష్యం, రహదారి లోపాలు వంటి కారణాలు ఈ విషాదాలకు దారి తీస్తున్నాయి. అందువల్ల రోడ్డు భద్రత కోసం చర్యలు అవసరం అనే విషయంలో ఎలాంటి విభేదం లేదు.

### భద్రత పేరుతో భారమా?

అయితే మరో వాస్తవం కూడా ఉంది. వాహనం కొనుగోలు చేసే సమయంలోనే ప్రజలు లైఫ్ టాక్స్, GST, రిజిస్ట్రేషన్ ఫీజులు, ఇన్సూరెన్స్ వంటి అనేక రుసుములు చెల్లిస్తున్నారు. వాహనం ధర కంటే పన్నులే ఎక్కువగా అనిపించే పరిస్థితి కూడా ఉంది. ఇలాంటి నేపథ్యంలో 'సెస్' పేరుతో మరో అదనపు వసూళ్లు ప్రారంభించడం మధ్యతరగతి కుటుంబాలకు భారంగా మారుతోందనే అభిప్రాయం వినిపిస్తోంది. భద్రత అవసరం అన్న విషయంలో ఎవరూ వ్యతిరేకం కావడం లేదు; కానీ ఆ భద్రత కోసం మళ్లీ ప్రత్యేకంగా చెల్లించాల్సిందేనా అన్న ప్రశ్న ప్రజల్లో సహజంగానే ఉత్పన్నమవుతోంది.




### చట్టబద్ధత మాత్రమే సరిపోదు

రాష్ట్రాలకు వాహనాలపై పన్నులు విధించే అధికారం ఉంది. Motor Vehicles Act ప్రకారం కూడా సంబంధిత రుసుములు విధించవచ్చు. అందువల్ల ఈ సెస్ చట్టపరంగా సమర్థించదగినదే. కానీ ప్రజాస్వామ్యంలో చట్టబద్ధత ఒక్కటే సరిపోదు. ప్రజల నమ్మకం కూడా అంతే ముఖ్యమైనది. నిధులు ఎక్కడికి వెళ్తున్నాయి? ఎలా వినియోగిస్తున్నారు? ఫలితాలు ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.

### జవాబుదారితనం ఎక్కడ?

రోడ్డు ప్రమాదాలు ఈ రోజు మొదలైన సమస్య కాదు. ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు వసూలైన రోడ్ టాక్స్ మరియు ఇతర పన్నుల ద్వారా వచ్చిన నిధులు రోడ్డు భద్రతకు ఎంతవరకు వినియోగించబడ్డాయి? గతంలోనే మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదా? అనే ప్రశ్నలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. కొత్తగా సేకరించే సెస్ కోసం ప్రత్యేక రోడ్డు భద్రతా నిధి ఖాతా ఉంటుందా? ఖర్చుల లెక్కలు త్రైమాసికంగా ప్రకటిస్తారా? ప్రమాదాల తగ్గుదలపై అధికారిక గణాంకాలు విడుదల చేస్తారా? ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలే ప్రజల్లో నమ్మకాన్ని పెంచగలవు.

### సంక్షేమం - సెస్: సంబంధం ఉందా?

కొంతమంది వ్యక్తం చేస్తున్న అభిప్రాయం ఏమిటంటే, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల నిధుల సమీకరణ కోసం కొత్త ఆదాయ మార్గాలను అన్వేషిస్తోందనే భావన ప్రజల్లో ఉందని. కొంతమందికి లబ్ధి చేకూరే పథకాల భారాన్ని అందరిపై పన్నుల రూపంలో మోపడం సమంజసం కాదని కూడా వారు అంటున్నారు. ఈ సెస్ పూర్తిగా రోడ్డు భద్రత కోసమేనా? లేక సాధారణ ఆదాయంలో భాగమా? అన్నది ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు.

**ఇవి ఆరోపణలు కాదు**
**- ప్రజల మనసులో ఉన్న సందేహాలే.**

గణాంకాలే అసలైన తీర్పు

పన్ను వసూలు చేయడం సులభం. కానీ నమ్మకం సంపాదించడం కష్టం.

రోడ్డు భద్రతా సెస్ నిజంగా ప్రమాదాలను తగ్గిస్తే, వచ్చే ఏడాది గణాంకాలే దానికి అద్దం పడతాయి. ప్రాణ నష్టం తగ్గితే ప్రజలు స్వాగతిస్తారు. లేకపోతే ఇది మరో అదనపు ఆర్థిక భారం అనే భావన బలపడే ప్రమాదం ఉంది.

### ముగింపు

ప్రాణాలను రక్షించడం ప్రభుత్వ బాధ్యత. ప్రజల నమ్మకాన్ని కాపాడటం అంతకంటే పెద్ద బాధ్యత. స్పష్టత ఇవ్వాలి. జవాబుదారితనం చూపాలి. పారదర్శకత పాటించాలి. అప్పుడే రోడ్డు భద్రతా సెస్‌కు నిజమైన అర్థం వస్తుంది.



యాంసాని శివ కుమార్
ఎడిటర్ - జనతా న్యూస్

# ఆ ప్రభుత్వ కార్యాలయంలో ఏళ్లుగా తిష్ట!

## కుదిపేస్తున్న ఆరోపణలు... పారదర్శకతపై ప్రశ్నలు

కరీంనగర్, జనతా న్యూస్: ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఒక అధికారి ఒకే స్థానంలో నిర్దిష్ట కాలానికి మించి కొనసాగరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ, బెజ్జంకి మండలంలోని ఒక కీలక ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ అధికారి అనేక సంవత్సరాలుగా అదే స్థానంలో కొనసాగుతున్నారనే అంశం మండలవ్యాప్తంగా చర్చకు దారి తీసింది. దీర్ఘకాల కొనసాగింపు నేపథ్యంలో సదరు అధికారిపై పలు ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ప్రజలు పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. సదరు అధికారి వద్దకు నేరుగా వెళ్లే ప్రజలకు ఆలస్యం జరుగుతుండగా, మధ్యవర్తుల ద్వారా వచ్చే దరఖాస్తులు వేగంగా పరిష్కారమవుతున్నాయనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మండలంలోని ఇసుక రవాణా కార్యకలాపాల విషయంలో కొందరు వ్యాపారులతో సదరు అధికారికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న రవాణాపై ఫిర్యాదులు ఉన్నప్పటికీ తగిన స్పందన కనిపించలేదని కొందరు పేర్కొంటున్నారు. ప్రభుత్వ మరియు అసైన్డ్ భూములకు సంబంధించిన రికార్డుల నిర్వహణలో కూడా సదరు అధికారి వ్యవహార శైలిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొందరికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సదరు అధికారి వద్దకు వెళ్లే ప్రజలు తమ పనుల కోసం పలుమార్లు తిరగాల్సి వస్తోందని వాపోతున్నారు. "డబ్బు ఉంటేనే పని త్వరగా జరుగుతుంది" అనే భావన ఏర్పడిందని కొందరు చెబుతున్నారు. సమాచార హక్కు చట్టం కింద కోరిన వివరాలు పూర్తిగా అందడం లేదనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. కార్యాలయంలో సిబ్బంది మారినా వ్యవస్థపై సదరు అధికారికి గట్టి పట్టు ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందినట్లు స్థానికులు పేర్కొంటున్నప్పటికీ, అధికారికంగా స్పష్టమైన చర్యలు వెలువడలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మండల ప్రజలు ఈ అంశాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెలికితీయాలని, అవసరమైతే తగిన పరిపాలనా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ అంశంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు అందినట్లు సంబంధిత ఉన్నతాధికారి జనతా ప్రతినిధికి తెలిపారు. ప్రజా ప్రయోజన దృష్ట్యా అందిన సమాచారాన్ని సమగ్రంగా పరిశీలించి ఈ కథనాన్ని ప్రచురించాము. ఇందులో ప్రస్తావించిన అంశాలు మండల వాసుల ఆరోపణలు మరియు అభిప్రాయాల ఆధారంగా ఉన్నాయి. అధికారిక విచారణ ద్వారా తేలే అంశాలకు మరింత ప్రాముఖ్యత ఉంటుంది. ఆరోపణలపై సదరు అధికారికి వివరణ ఇవ్వడానికి పూర్తి అవకాశం ఉంది. సదరు అధికారి స్పందన లభించిన పక్షంలో దానిని సముచిత ప్రాధాన్యంతో ప్రచురిస్తాము.

# జనగణనకు సమాయత్తం

**5 నుంచి మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ**

**120 నుంచి 150 ఇళ్లకు ఒక బ్లాక్**

**ప్రతి బ్లాక్‌కు ఒక ఎన్యూమరేటర్**

**ఏప్రిల్ 1 నుంచి ప్రారంభం**



**కరీంనగర్ :** జనగణనకు అధికారయంత్రాంగం వేగంగా కసరత్తు చేస్తోంది. కొవిడ్ నుంచి నిలిచిపోయిన జనగణన ప్రక్రియను మళ్లీ చేపట్టేందుకు అవసరమైన చర్యలతో సిద్ధమవుతోంది. ఏప్రిల్ 1 నుంచి జనగణన జరగనుంది ఎన్యూమరేటర్లుగా ఉపాధ్యాయులను నియమించనుండగా మాస్టర్ ట్రైనర్లుగా 34 మంది ప్రొఫెసర్లను జిల్లా యంత్రాంగం ఎంపిక చేశారు. వారికి మార్చి 5 నుంచి హైదరాబాద్‌లో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ పొందిన ట్రైనర్లు జిల్లాలో ఫీల్డ్ ట్రైనర్లకు శిక్షణ ఇస్తారు. ఫీల్డ్ ట్రైనర్లుగా జూనియర్ లెక్చరర్లను ఎంపిక చేశారు.

### 120 నుంచి 150 ఇళ్లకు ఒక బ్లాక్

జనగణనలో భాగంగా ఇళ్లు, కట్టడాల వివరాలతోపాటు సౌకర్యాల వివరాలను నమోదు చేస్తారు. ఈ ప్రక్రియ అంతా స్మార్ట్‌ఫోనలో నిక్షిప్తం చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం ఇంటర్నెట్ లేకున్నా యాప్ పనిచేసే విధంగా రూపొందించారు. నివాసాల సంఖ్యను బట్టి జనగణన కోసం ఎన్యూమరేటర్ బ్లాక్‌ను నిర్ణయిస్తారు. 120 నుంచి 150 ఇళ్లను ఒక బ్లాక్‌గా విభజిస్తారు. ఒక్కో బ్లాక్‌కు ఒక ఎన్యూమరేటర్‌ను నియమిస్తారు. కరీంనగర్ కార్పొరేషనలో సమీప గ్రామాలను విలీనం చేయడంతో బ్లాకుల సంఖ్య పెరుగగా, విలీన గ్రామాలతో మండలాల్లో బ్లాకుల సంఖ్య తగ్గింది. గత జనగణన సమయంలో కరీంనగర్ మున్సిపాలిటీలో 388 బ్లాకులు ఉండగా సమీప గ్రామాల విలీనంతో ప్రస్తుతం బ్లాకు సంఖ్య 808కి చేరింది. గత జనగణనతో పోలిస్తే ఈసారి 420 బ్లాక్‌లు పెరగడంతో ఎన్యూమరేటర్ల సంఖ్య కూడా పెరిగింది.

### యాప్‌లో జనగణన వివరాల నమోదు

స్మార్ట్ ఫోనలో జనగణన యాప్ డౌనలోడ్ చేసుకొని వివరాలను నమోదు చేస్తారు. ఈ యాప్‌ను డౌనలోడ్ చేసుకునే సమయంలో ఇంటర్‌నెట్ ఉండాలి. ఇంటింటికి వెళ్లి వివరాలను నమోదు చేసే సమయంలో ఇంటర్‌నెట్ లేకున్నా పని చేస్తుంది. వివరాలన్నింటిని యాప్‌లోనే నిక్షిప్తం చేస్తారు. వాటిని అప్‌లోడ్ చేసే సమయంలో ఇంటర్‌నెట్ అవసరముంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్‌నెట్ సేవలు అందుబాటులో ఉండని కారణంగా ఆఫ్‌లైన నమోదుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

### ఎన్యూమరేటర్లకు రెండు దశల్లో శిక్షణ

జనగణన కార్యక్రమానికి ఎన్యూమరేటర్లకు రెండు దశల్లో శిక్షణ ఇస్తారు. ఎన్యూమరేటర్లు వారికి కేటాయించి ప్రాంతాల్లోని ఇళ్లకు వెళ్లి రెండుసార్లు వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు మొదటి దశ కింద ప్రతి ఇల్లు, కట్టడం వివరాలు, రెండో దశలో వ్యక్తిగత వివరాలు సేకరిస్తారు. రెండో దశ లెక్కింపును 2027 ఫిబ్రవరిలో నిర్వహిస్తారు.

### జిల్లాలో 2.62 లక్షల నివాసాలు

జిల్లాలో 318 గ్రామపంచాయతీలు, ఒక కార్పొరేషన, మూడు మున్సిపాలిటీలు ఉన్నారు. 2.62 లక్షల నివాసాలున్నట్లు గుర్తించారు. కొత్తగా నిర్మిస్తున్న భవనాలను ఇందులోనే లెక్కించారు. ఉపాధ్యాయులను ఎన్యూమరేటర్లుగా, పర్యవేక్షకులుగా స్కూల్ అసిస్టెంట్లు, హెడ్మాస్టర్లు, ఎంఆర్‌సీలను నియమించనున్నారు. కరీంనగర్ కార్పొరేషన పరిధిలో 808 మంది ఉపాధ్యాయులను ఎన్యూమరేటర్లుగా నియమిస్తారు. వీరంతా రెండు దశల్లో ఇంటింటికి వెళ్లి సమగ్రంగా వివరాలను జనగణన ప్రత్యేక యాప్‌లో నమోదు చేసి ప్రభుత్వానికి పంపిస్తారు.



# పెళ్లి తర్వాత తొలిసారిగా బయట కనిపించిన విజయ్-రష్మిక

## జూబ్లీహిల్స్ వెంకన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు

ఉదయ్‌పూర్‌లో అంగరంగ వైభవంగా వివాహం చేసుకున్న టాలీవుడ్ క్యూట్ కపుల్ విజయ్ దేవరకొండ -- రష్మిక మందన్న పెళ్లి తర్వాత మొదటిసారిగా హైదరాబాద్‌లో దర్శనమిచ్చారు. ఆదివారం ఉదయం ఈ కొత్త జంట జూబ్లీహిల్స్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి (టీటీడీ) ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ నూతన జీవితం సుఖసంతోషాలతో సాగాలని కోరుకుంటూ స్వామివారిని దర్శించుకున్న ఈ వేడుకలో విజయ్ దేవరకొండ సంప్రదాయబద్ధమైన కుర్తాలో కనిపించగా, రష్మిక పట్టుచీరలో మెరిసిపోయారు. వీరితో పాటు విజయ్ సోదరుడు ఆనంద్ దేవరకొండ కూడా స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు ఈ జంటకు వేదాశీర్వచనం అందించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. తమ వివాహ సందర్భాన్ని పురస్కరించుకుని అభిమానులకు మిఠాయిలు పంచుతామని గతంలోనే ప్రకటించిన ఈ జంట, దర్శనం ముగిసిన తర్వాత ఆలయ ప్రాంగణంలోని భక్తులకు, అభిమానులకు స్వయంగా మిఠాయిలు పంపిణీ చేశారు. విజయ్-రష్మికలు ఆలయానికి వస్తున్నారన్న సమాచారంతో పెద్ద ఎత్తున అభిమానులు అక్కడికి చేరుకోగా, "విరోష్" జంట చిరునవ్వుతో అందరికీ అభివాదం చేస్తూ సందడి చేశారు. కాగా, మార్చి 4న హైదరాబాద్‌లో సినీ, రాజకీయ ప్రముఖుల సమక్షంలో ఈ జంట గ్రాండ్ రిసెప్షన్ నిర్వహించనున్నారు, దీనికి సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి.



# రాజకీయాలకి షార్ట్ బ్రేక్.. తిరిగి సినిమాలతో బిజీ అవుతున్న రోజా'

ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా తెలుగు, తమిళ ప్రేక్షకులను అలరించిన రోజా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తర్వాత సినిమాలకు దూరమయ్యారు. మధ్యలో కొంతకాలం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కనిపించినప్పటికీ, పూర్తి స్థాయిలో రాజకీయాలకు ప్రాధాన్యం ఇచ్చారు. అయితే ఇప్పుడు మరోసారి కెమెరా ముందుకు వచ్చి రీ ఎంట్రీ ఇవ్వడం సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.సినిమాలు మానేసినా రోజా ప్రేక్షకులకు దూరం కాలేదు. ప్రముఖ టీవీ షో జబర్దస్త్ ద్వారా ఆమె ఎప్పటికప్పుడు ప్రేక్షకుల ముందుకు వచ్చేవారు. ఆ తర్వాత గత ప్రభుత్వంలో మంత్రి బాధ్యతలు స్వీకరించడంతో ఆ షోకు కూడా గుడ్‌బై చెప్పారు. అయితే ఏపీలో ప్రభుత్వం మారిన తర్వాత రోజా మళ్లీ టీవీ కార్యక్రమాల్లో కనిపించడం ప్రారంభించారు. ఇప్పటికే పలు తెలుగు టీవీ షోలలో గెస్ట్‌గా హాజరవుతూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఇప్పుడు సినిమాల్లోనూ రీ ఎంట్రీకి సిద్ధమయ్యారు రోజా. తెలుగులో చివరిసారిగా 2013లో, తమిళంలో 2015లో నటించిన ఆమె, దాదాపు దశాబ్దం తర్వాత మళ్లీ తమిళ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. తాజాగా ఆమె నటించిన తమిళ సినిమా అంబే డయానా టీజర్ విడుదలైంది. ఈ చిత్రంలో పారి ఎలవజగన్, రమ్య రంగనాథన్ జంటగా నటిస్తున్నారు. రోజా ఈ సినిమాలో హీరో తల్లి పాత్రలో కనిపించనున్నారు. టీజర్‌లో ఆమెకు సంబంధించిన సన్నివేశాలు ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. మరోసారి తల్లి పాత్రలో ఆమె తన అనుభవంతో అద్భుతంగా నటించినట్టు టీజర్ చూస్తేనే అర్థమవుతోంది.



# సాంగ్ రిలీజ్‌కు ముందే రాంచరణ్ మరో సర్‌ప్రైజ్..

రాంచరణ్ (ఘఎ జఙ్ఘుతీఘఅ)కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ పెద్ది (గ్రవసఎఱ). ఉప్పెన ఫేం బుచ్చి బాబు సాన దర్శకత్వం వహిస్తున్నాడు. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్నఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన చికిరి చికిరి సాంగ్ ఇండియాతోపాటు వరల్డ్‌వైడ్‌గా మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. కాగా మేకర్స్ ఇక సెకండ్ సింగిల్ 'రై రై రా రా'సాంగ్‌ను రేపు లాంచ్ చేయనుండగా అభిమానులు ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే రాంచరణ్ ఊహించని సర్‌ప్రైజ్ ఒకటి సోషల్ మీడియా ద్వారా అభిమానులతో షేర్ చేసుకున్నాడు. అయితే ఈ సారి సాంగ్ గురించి కాకుండా సినిమాకు డబ్బింగ్ చెబుతున్న విషయాన్ని షేర్ చేశాడు. స్టూడియోలో డబ్బింగ్ చెబుతున్న వీడియో క్లిప్ ఒకటి షేర్ చేయగా.. డైరెక్టర్ బుచ్చిబాబు రాంచరణ్‌కు డైలాగ్స్ వివరిస్తుండటం చూడొచ్చు. ఇప్పుడీ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. పెద్ది ఏప్రిల్ 30న 2026న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీలో జగపతిబాబు, దివ్యేందు శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పెద్ది చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి.



# పెళ్లిపై స్పందించిన త్రిష..

## నచ్చిన వ్యక్తి దొరికినప్పుడేనంటూ ఆసక్తికర వ్యాఖ్యలు

దక్షిణాది సినీ పరిశ్రమలో రెండు దశాబ్దాలుగా అగ్ర కథానాయికగా వెలుగొందుతున్న త్రిష కృష్ణన్ మరోసారి తన వ్యక్తిగత జీవితం గురించి చేసిన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. నటనతో పాటు తన వ్యక్తిత్వంతోనూ ప్రత్యేక గుర్తింపు పొందిన త్రిష పెళ్లి, విడాకులు, సహజీవనం వంటి అంశాలపై గతంలో వెల్లడించిన అభిప్రాయాలు తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక ఇంటర్వ్యూలో "మీ పెళ్లి ఎప్పుడు?" అనే ప్రశ్నకు త్రిష స్పష్టమైన సమాధానం ఇచ్చారు. "చాలామంది నన్ను పెళ్లి గురించి అడుగుతుంటారు. కానీ నాకు ఒకటే సమాధానం ఉంది. నాకు నచ్చిన, సరైన వ్యక్తి దొరికితేనే నేను పెళ్లి చేసుకుంటాను. ఒకవేళ అలాంటి వ్యక్తి దొరకకపోతే పెళ్లి జరగకపోయినా నాకు ఎలాంటి అభ్యంతరం లేదు," అని ఆమె తెలిపారు. త్రిష వ్యాఖ్యల్లో స్పష్టత, ఆత్మవిశ్వాసం కనిపించాయి. పెళ్లి అనేది కేవలం సమాజం కోసం తీసుకునే నిర్ణయం కాదని, జీవితాంతం కలిసి జీవించగలమనే నమ్మకం కలిగినప్పుడే ఆ అడుగు వేయాలని ఆమె అభిప్రాయపడ్డారు. "నేను పెళ్లి చేసుకుంటే అది విడాకుల వరకు వెళ్లకూడదని భావిస్తున్నాను. అందుకే తొందరపడి ఎలాంటి తప్పుడు నిర్ణయం తీసుకోను," అని త్రిష వివరించారు. తన స్నేహితుల్లో చాలామంది ఇష్టం లేని పెళ్లిళ్లు చేసుకుని బాధపడుతున్నారని, అలాంటి జీవితం తనకు వద్దని ఆమె స్పష్టం చేశారు.ఇష్టం లేని వ్యక్తితో కలిసి నరకం అనుభవించడం కంటే ఒంటరిగా ఉండటం మేలని త్రిష అభిప్రాయపడ్డారు. ప్రేమలో పడటం కంటే తన జీవితాన్ని పంచుకోగలిగే మంచి భాగస్వామి కావాలని, తనకు నచ్చిన వ్యక్తితో సంతోషంగా జీవించడమే తన లక్ష్యమని తెలిపారు.

# రోడ్డు ప్రమాద బాధితుడి కుటుంబానికి అండగా..

**బిఆర్ఎస్ 12వ వార్డు ఇంచార్జ్ గోనెల మధుకర్ పరామర్శ**

**రూ. 20 వేల నగదు, బియ్యం పంపిణీ**



హుస్నాబాద్,జనత న్యూస్: హుస్నాబాద్ పట్టణంలోని 12వ వార్డుకు చెందిన రోడ్డు ప్రమాద బాధితుడి కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ వార్డు ఇంచార్జ్ గోనెల మధుకర్ ఆదివారం పరామర్శించారు.వార్డుకు చెందిన ఆవదూత శ్రీనివాస్ ఇటీవల జరిగిన కారు ప్రమాదంలో మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులను మధుకర్ కలిసి ఓదార్చారు. ఇంటి పెద్దను కోల్పోయిన ఆ కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. అనంతరం తన వంతుగా మృతుడి కుటుంబానికి రూ. 20వేల నగదుతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీనివాస్ మృతి ఆ కుటుంబానికి తీరని లోటని, భవిష్యత్తులోనూ ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందుర్తి ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా చెల్పూరి విష్ణమాచారి



చిగురుమామిడి,జనత న్యూస్: మండలంలోని ఇందుర్తి గ్రామంలో ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.యూనియన్ అధ్యక్షుడిగా చెల్పూరి విష్ణమాచారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలను అప్పగించిన యూనియన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.నూతన కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా పోతరవేణి కుమార్, ఉపాధ్యక్షుడిగా అందె సారయ్య, ముఖ్య సలహాదారుగా కాంతాల శ్రీనివాస్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా అప్పల ముత్యం ఎన్నికయ్యారు.అలాగే డైరెక్టర్లుగా కూన రాజు, బురికి సంతోష్, అప్పల సంపత్, చింతపుల కిరణ్, ముక్కెర అనిల్, పోతారవేణి శ్రీనివాస్, కూన రామస్వామిలు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడిని గ్రామ సర్పంచ్ చింతపుల నరేందర్, ఉప సర్పంచ్ అనిల్, లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, సీనియర్ జర్నలిస్టు, రెడ్డి సంఘం అధ్యక్షుడు గాదె రఘునాథ్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కాంతల శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు నడిగొట్టు కిరణ్, అనిల్, సురేశ్, ఎలయ్య తదితరులు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు, ట్రాక్టర్ యజమానులు మంద శ్రీనివాస్, పోచయ్య, అందె తిరుపతి, రాజు, శ్రీశైలం, అనిల్, అజయ్, మురళి, శ్రీకాంత్, విష్ణు, అవినాష్‌లతో పాటు పలువురు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# విద్యా కమిషన్‌పై బీఆర్ఎస్వీ ఆందోళన

**విద్యాశాఖ మంత్రి లేకుండానే కమిషన్ ఏర్పాటు చేశారంటూ విమర్శలు**

**నిపుణులకు చోటు కల్పించలేదని ఆరోపణ**

**ఉత్తీర్ణత శాతం పెంపు ప్రైవేట్ కళాశాలలకు అనుకూలమని వ్యాఖ్య**

**అమలు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు హెచ్చరిక**

**బీఆర్ఎస్వీ శాతవాహన యూనివర్శిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్**



కరీంనగర్,జనత న్యూస్:రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియామకం లేకుండానే విద్యా కమిషన్ ఏర్పాటు చేయడం పట్ల బీఆర్ఎస్వీ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.శాతవాహన యూనివర్సిటీలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు చుక్క శ్రీనివాస్ మాట్లాడుతూ... సిఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే విద్యా కమిషన్‌లో అనుభవజ్ఞులైన విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, సబ్జెక్టు నిపుణులు, చైల్డ్ సైకాలజిస్టులకు చోటు కల్పించలేదని విమర్శించారు.కమిషన్ నివేదిక రూపకల్పనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మేధావుల అభిప్రాయాలు ఎక్కడ, ఎలా సేకరించారో ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఉత్తీర్ణత శాతాన్ని 35 శాతం నుంచి 45 శాతానికి పెంచడం, మార్కుల ఆధారంగా సీట్ల కేటాయింపు వంటి సిఫారసులు ప్రైవేట్ కళాశాలలకు అనుకూలంగా ఉన్నాయని మండిపడ్డారు.విద్యార్థి సంఘాల ఎన్నికలు, ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల నియంత్రణ అంశాలు మినహా కమిషన్ నివేదిక లోపాలతో నిండిపోయిందని ఆరోపించారు.విద్యాశాఖపై అవగాహన లేని వ్యక్తులతో నివేదిక తయారు చేయించడం పట్ల విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన చెందుతున్నాయని తెలిపారు.కమిషన్ సిఫారసులను అమలు చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నగర అధ్యక్షుడు బొంకూరి మోహన్ , ఎస్ఆర్ఆర్ కళాశాల అధ్యక్షుడు నాయిని అన్వేష్ , శివ , దేవుని ఆంజనేయులు , విక్రమ్ లు పాల్గొన్నారు.

# భగవంతుడు అన్ని రూపాల్లో ఉంటాడు

**శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి**



తిమ్మాపూర్, జనతా న్యూస్ భగవంతుడు అన్ని రూపాల్లో ఉంటాడని శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి అన్నారు. తిమ్మాపూర్ మండలం నల్లగొండ లక్ష్మి నరసింహ స్వామి పునరుద్ధరణ అనంతరం నూతన ఆలయంలో ఆయన నృసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు అర్చకులు, ఆలయ కమిటీ, భక్తులు ఘన స్వాగతం పలుకగా... రాజగోపురం ను ప్రారంభించిన ఆయన నరసింహ స్వామిని దర్శించుకుని భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. తిమ్మాపూర్ మండలం నల్లగొండలోని శ్రీ సీతారామ లక్ష్మీనృసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం సాయంత్రం ఆలయాన్ని శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంను సందర్శించారు. ఆలయ కమిటీతోపాటు గ్రామస్తుడు ధన్నమనేని లావణ్య సంపత్ కృష్ణా రావు దంపతులు జీయర్ స్వామికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గ్రామస్తులందరి సమక్షంలో ప్రవచనాలు చేయగా అందరినీ ఆకట్టుకున్నాయి. విగ్రహాల రూపంలో భగవంతుడు కనిపిస్తున్నట్లు తెలిపారు. భగవంతుడు ప్రాణులలో, వస్తువులలో ఉంటారని తెలిపారు. పగవారిని సైతం ప్రేమించు మనస్సు, గుణం ఉండాలని అన్నారు. అనంతరం భక్తులకు ప్రవచనాలను బోధించారు. ఈ కార్యక్రమంలో

ఆలయ చైర్మన్ బండారిపల్లి లక్ష్మణ్, ఈవో నాగుల అనిల్ కుమార్, నల్లగొండ, రేణికుంట సర్పంచులు జింక మారుతి ఎలుక ఆంజనేయులు, ఆలయ ఈవో అనిల్ కుమార్, కమిటీ సభ్యులు గాజుల అంజయ్య, కందుకూరి లక్ష్మీరాజం, గోలి నర్సయ్య, బూతుకూరి శ్రీనివాస్, జింక శ్రీనివాస్, కవ్వంపల్లి మహేష్, గోలి లక్ష్మీ నర్సయ్య, గ్రామస్తులు ధన్నమనేని లావణ్య, సంపత్ కృష్ణారావు, భక్తులు రావుల రమేష్, దన్నమనేని నర్సింగరావు, గాండ్ల శ్రీనివాస్, ల్యాగల వీరారెడ్డి, దేవేందర్ రెడ్డి, ఊట్కూరి జనార్ధన్ రెడ్డి, మార్క నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బిందువుగా మొదలై సింధువుగా మారిన సంఘ ప్రస్థానం: పాక మురళి



నుస్తులాపూర్,జనతా న్యూస్ : బిందువుగా ప్రారంభమై సింధువుగా మారినట్లు రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ ప్రస్థానం అభివృద్ధి చెందుతూ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద జాతీయ వాద స్వచ్ఛంద సంస్థగా అవతరించిందని సంఘ విభాగ్ కార్యకారిణి పాక మురళి తెలిపారు. ఆదివారం తిమ్మాపూర్ ఖండ శాఖల సాంఘిక్ కార్యక్రమం నుస్తులాపూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన పాక మురళి మాట్లాడుతూ, జాతీయతా భావాలతో స్ఫూర్తి పొందిన డాక్టర్ కేశవ్ బలిరాం హెడ్గేవార్ 1925 విజయదశమి రోజున నాగపూర్‌లో కొందరు యువకులతో కలిసి రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్‌ను స్థాపించారని తెలిపారు. హిందూ సమాజంలో సౌశీల్యం, ఐక్యత పెంపొందించి జాతి నిర్మాణంలో భాగస్వామ్యం చేయడమే సంఘ స్థాపన లక్ష్యమని పేర్కొన్నారు. సంఘం వందేళ్లుగా దేశహితమే లక్ష్యంగా కార్యకలాపాలు నిర్వహిస్తోందన్నారు. స్వాతంత్ర్యానంతరం మహాత్మా గాంధీ హత్య అనంతరం, అత్యవసర పరిస్థితి కాలంలో, అయోధ్య ఘటన తరువాత మూడు సార్లు నిషేధానికి గురైనా సంఘం మరింత శక్తివంతంగా ముందుకు సాగిందని తెలిపారు. దేశవ్యాప్తంగా లక్షలాది శాఖల ద్వారా తన భావజాలాన్ని గ్రామీణ ప్రాంతాల వరకు వ్యాప్తి చేస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. సమాజంలో సేవా స్ఫూర్తి, క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందించడంలో సంఘం పాత్ర విశేషమని చెప్పారు. కార్యక్రమానికి ముందు తిమ్మాపూర్ ఖండ, ఉపఖండ స్వయంసేవకులు సాంఘిక్ కార్యక్రమంలో భాగంగా వ్యాయామాలు, క్రీడా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత సమరసత సహ కార్యకారిణి పుల్లూరి రామారావు, జిల్లా సేవా ప్రముఖ్ మొగిలి సంపత్, ఖండ కార్యవాహ ఆవుల కుమార్, ధరిపెల్లి నరసింగరావు, కోయడ రవిచంద్ర, గగుల అజయ్, రాపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# "సాంస్కృతిక వైభవంతో అల్ఫోర్స్ వార్షికోత్సవం"




కరీంనగర్, జనతా న్యూస్: స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆవరణలో "సారంగ్" పేరుతో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, ఇరవై నాల్గవ విభాగ ప్రజాప్రతినిధి ఒంటెల సత్యనారాయణ రెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానోపాధ్యాయులు కె. రామకృష్ణ, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమారంభంలో సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు అర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థుల కేరింతల మధ్య కార్యక్రమం సందడిగా సాగింది. ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు విద్యార్థులకు అన్ని విధాల ప్రోత్సాహం అందించాలని, చదువుతో పాటు ఇతర ప్రతిభా రంగాలలోనూ పట్టు సాధించేందుకు వనరులు కల్పించాలని సూచించారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంటే విద్యార్థులు సమాజంలో అగ్రగాములుగా ఎదగగలరని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలు అనుసరిస్తున్న విద్యా విధానం ప్రశంసనీయమని కొనియా డారు. విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. క్రమశిక్షణతో చదువుకుంటే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని అన్నారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా పోలీసు చట్టం అమలు

**మార్చి 1 నుండి 31 వరకు ఆంక్షలు: జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**



రాజన్న సిరిసిల్ల, మార్చి 01: జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని పోలీసు చట్టం 1861 ప్రకారం మార్చి 1వ తేదీ నుండి మార్చి 31వ తేదీ వరకు నెల రోజులపాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు చట్టం అమల్లో ఉంటుందని జిల్లా పోలీసు అధికారి మహేష్ బి.గితే తెలిపారు. ఈ మేరకు పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, ప్రజా సమావేశాలు, సభలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా శబ్ద వ్యవస్థలను వినియోగించరాదని హెచ్చరించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవిరుద్ధ కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని, అందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



# సెమీస్‌కు భారత్..

## వర్చువల్ నాకౌట్‌లో విండీస్‌పై ఘనవిజయం

## శాంసన్ చిరస్మరణీయ ఇన్నింగ్స్

## ముగిసిన సూపర్-8 దశ




కోల్‌కతా : భారత క్రికెట్ అభిమానుల ఉత్కంఠకు తెర! టీ20 ప్రపంచకప్‌లో సెమీస్ చేరాలంటే తప్పనిసరిగా గెలవాల్సిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియా బ్యాట్‌తో అదరగొట్టింది. బంతితో అంచనాలను అందుకోలేకపోయినా బ్యాట్‌తో మాత్రం సత్తాచాటింది. భారత క్రికెట్ మక్కాగా పిలుచుకునే ఈడెన్ గార్డెన్స్‌లో వర్చువల్ నాకౌట్‌గా సాగిన పోరులో వెస్టిండీస్‌ను 5 వికెట్ల తేడాతో చిత్తుచేసి సెమీస్‌కు అర్హత సాధించింది. విండీస్ నిర్దేశించిన 196 పరుగుల భారీ ఛేదనలో వికెట్‌కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ (50 బంతుల్లో 97 నాటౌట్, 12 ఫోర్లు, 4 సిక్స్‌లు) తన కెరీర్‌లోనే అత్యంత విలువైన ఇన్నింగ్స్ ఆడి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. అతడి మెరుపులతో ఛేదనను సూర్య సేన..19.2 ఓవర్లలో 5 వికెట్లు మాత్రమే కోల్పోయి దంచేసింది. శాంసన్‌కే 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. అంతకుముందు భారత ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ సమష్టిగా ఆడి 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 195 రన్స్ చేసింది. రోస్టన్ ఛేజ్ (25 బంతుల్లో 40, 5 ఫోర్లు, 1 సిక్స్), జేసన్ హోల్డర్ (22 బంతుల్లో 37 నాటౌట్, 2 ఫోర్లు, 3 సిక్స్‌లు), రోవ్‌మన్ పావెల్ (19 బంతుల్లో 34 నాటౌట్, 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), షై హోప్ (32) రాణించారు. ఈ ఓటమితో విండీస్ టోర్నీ నుంచి నిష్క్రమించింది.

### భళా శాంసన్

ఛేదనలో అభిషేక్ (10) మరోసారి స్పిన్ ఉచ్చులో చిక్కుకుని నిరాశపరచగా హోల్డర్ బౌలింగ్‌లో భారీ షాట్ ఆడబోయిన ఇషాన్ కిషన్ (10) సైతం అతడినే అనుసరించాడు. ఈ క్రమంలో సంజూ, కెప్టెన్ సూర్య (18) జట్టును ఆదుకున్నారు. అకీల్ రెండో ఓవర్లో ఫోర్, రెండు సిక్స్‌లతో పరుగుల వేట ఆరంభించిన శాంసన్.. తన కెరీర్ ఊగిసలాటల నడుమ మరో చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడాడు. అనవసర షాట్లు ఆడి వికెట్ సమర్పించుకునే అలవాటున్న అతడు.. ఈ మ్యాచ్‌లో అలాంటి తప్పిదాలకు చోటివ్వకుండా ఇన్నింగ్స్ ఆసాంతరం బాధ్యతతో ఆడాడు. షెఫర్డ్ ఓవర్లో లాంగాన్ మీదుగా 6, 4 బాదిన అతడు.. బౌండరీతో 26 బంతుల్లోనే తన తొలి టీ20 వరల్డ్ కప్ అర్ధ శతకం నమోదుచేశాడు. 11వ ఓవర్లో బంతినందుకున్న జోసెఫ్.. సూర్యను ఔట్ చేసి 58 పరుగుల మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరదించాడు. 10-12 ఓవర్ల మధ్య స్కోరు వేగం నెమ్మదించడంతో పాటు ఛేదించాల్సిన రన్‌రేట్ పెరుగుతుండటంతో సంజూ, సూర్య స్థానంలో వచ్చిన తిలక్ గేర్ మార్చారు. జోసెఫ్ ఓవర్లో తిలక్ హ్యాట్రిక్ ఫోర్లు బాదాడు. ధాటిగా ఆడే క్రమంలో తిలక్.. డ్రింక్స్ విరామం తర్వాత హెట్‌మెయర్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అయితే అప్పటికే క్రీజులో పాతుకుపోయిన సంజూ.. హార్దిక్ పాండ్య (17), శివమ్ దూబె (8ి) అండతో జట్టును విజయతీరాలకు చేర్చాడు.

### నిలకడ.. మెరుపులు

ఆరంభంలో ఆచితూచి ఆడిన విండీస్ బ్యాటర్లు క్రీజులో కుదు-రుకున్నాక మెరుపులు మెరిపించి.. ఆఖర్లో తమ మార్కు విధ్వంసంతో ఫినిషింగ్ టచ్ ఇచ్చారు. స్టార్ పేసర్ బుమ్రా మినహా నాసిరకంగా కనిపించిన భారత బౌలింగ్, ఫీల్డింగ్ తప్పిదాలను ఆసరాగా చేసుకుని పక్కా ప్రణాళికతో భారీ స్కోరు సాధించారు. ఓపెనర్‌గా ప్రమోట్ అయిన రోస్టన్ ఛేజ్.. కెప్టెన్ షై హోప్‌తో కలిసి పవర్ ప్లేలో భారత బౌలింగ్ దళాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. భారీ మెరుపులేమీ లేకపోయినా పవర్ ప్లేలో వికెట్లేమీ కోల్పోకుండా 45 రన్స్ చేసిన విండీస్.. 9వ ఓవర్లో తొలి వికెట్‌ను కోల్పోయింది. హోప్‌ను వరుణ్ బౌల్డ్ చేశాడు. బుమ్రా 12వ ఓవర్లో ప్రమాదకర హెట్‌మెయర్ (27)తో పాటు ఛేజ్‌నూ ఔట్ చేశాడు. హార్దిక్ ఓవర్లో రూథర్‌ఫర్డ్ (14) కూడా నిష్క్రమించాడు. అతడు ఔటయ్యే సమయానికి విండీస్ స్కోరు 14.1 ఓవర్లకు 119/4గానే ఉంది. కానీ ఆఖరి ఐదు ఓవర్లలో కరీబియన్లు ఏకంగా 70 రన్స్ పిండుకున్నారు. హోల్డర్, పావెల్ అభేద్యమైన ఐదో వికెట్‌కు 35 బంతుల్లోనే 76 పరుగులు జోడించి భారత్ ఎదుట భారీ లక్ష్యాన్ని నిలిపారు.

### సెమీస్‌లో ఇలా..

భారత్, వెస్టిండీస్ మ్యాచ్‌తో ప్రపంచకప్‌లో సూపర్-8 దశకు శుభం కార్డు పడింది. గ్రూప్-1 నుంచి దక్షిణాఫ్రికా, భారత్.. గ్రూప్-2 నుంచి ఇంగ్లండ్, న్యూజిలాండ్ సెమీస్ చేరాయి. గ్రూప్-2 నుంచి పాక్ నిష్క్రమించడంతో రెండు సెమీస్ మ్యాచ్‌లతో పాటు ఫైనల్ కూడా భారత్‌లోనే జరుగనుంది. మార్చి 4న సౌతాఫ్రికా.. కోల్‌కతా వేదికగా న్యూజిలాండ్‌తో తలపడనుండగా ఆ మరుసటి రోజున ఇంగ్లండ్.. ముంబైలో టీమ్‌ఇండియాతో అమీతుమీ తేల్చుకోనుం ది. సెమీస్‌లో గెలిచిన జట్లు ఈనెల 8న అహ్మదాబాద్‌లో టైటిల్ పోరులో తలపడతాయి.

### సంక్షిప్త స్కోర్లు

వెస్టిండీస్: 20 ఓవర్లకు 195/4 (ఛేజ్ 40, హోల్డర్ 37ి, బుమ్రా 2/36, వరుణ్ 1/40);

భారత్: 19.2 ఓవర్లకు 199/5 (శాంసన్ 97ి, తిలక్ 27, హోల్డర్ 2/38, జోసెఫ్ 2/42)

# ఇంకా బోణీ కొట్టని గుకేశ్




**ఢిల్లీ :** ప్రేగ్ ఇంటర్నేషనల్ చెస్ మాస్టర్స్‌లో తొలి విజయం కోసం వేచిచూస్తున్న వరల్డ్ చాంపియన్ డి. గుకేశ్‌కు నాలుగో రౌండ్‌లోనే నిరాశే ఎదురైంది. నాలుగో రౌండ్‌లో అతడు.. డేవిడ్ నవారా (చెక్ రిపబ్లిక్)తో గేమ్‌ను డ్రా చేసుకున్నాడు. తొమ్మిది రౌండ్లుగా జరుగబోయే ఈ టోర్నీలో జోర్డెన్ (హాలండ్) నాలుగు గేమ్‌ల్లో మూడు గెలిచి 3 పాయింట్లతో అగ్రస్థానాన కొనసాగుతున్నాడు. డిఫెండింగ్ చాంపియన్ అరవింద్ చిదంబరం నాలుగో రౌండ్‌లో విన్సెంట్ కీమర్ (జర్మనీ) చేతిలో ఓడిపోయాడు.

# కోచ్ బాధ్యతలకు సెలవు.. తప్పుకోనున్న జయసూర్య




కొలంబో: టీ20 ప్రపంచకప్‌లో సహ ఆతిథ్య దేశంగా ఉండి తమ అన్ని మ్యాచ్‌లనూ సొంత దేశంలోనే ఆడినా సూపర్-8 కూడా దాటలేకపోయిన శ్రీలంక క్రికెట్ జట్టుకు మరో ఎదురుదెబ్బ. సుమారు ఏడాదిన్నరగా ఆ జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషిస్తున్న హెడ్‌కోచ్ సనత్ జయసూర్య ఆ బాధ్యతల నుంచి తప్పుకునేందుకు సిద్ధమయ్యాడు. శనివారం పాకిస్థాన్‌తో మ్యాచ్ ముగిసిన తర్వాత అతడు విలేకరులతో మాట్లాడుతూ.. 'నా కాంట్రాక్ట్ జూన్‌లో ముగుస్తుంది. కానీ అంతకంటే ముందే నేను జట్టును వీడాలనుకుంటున్నాను. ఇదే విషయమై నేను శ్రీలంక క్రికెట్‌తో చర్చిస్తున్నా' అని తెలిపాడు. సూపర్-8లో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ ఓడినందుకు గాను అతడు లంక అభిమానులకు క్షమాపణ చెప్పాడు.

# సింధు.. భయం భయంగా!



**దుబాయ్ : ఈనెల 3 నుంచి బ్రిటన్‌లో మొదలుకాబోయే ఆల్‌ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీ ఆడేందుకు గాను లండన్‌కు పయనమైన భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు.. దుబాయ్ విమానాశ్రయంలోనే ఆగిపోయింది. దుబాయ్‌లో అమెరికా స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ క్షిపణులను ప్రయోగిస్తున్న వేళ.. దుబాయ్ ఎయిర్‌పోర్ట్‌లో తాత్కాలికంగా అన్ని సేవలను నిలిపివేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్కడే ఉన్న సింధు.. విమానాశ్రయానికి చేరువలోనే తమకు పెద్ద పేలుడు శబ్దం వినిపించడమే గాక దట్టమైన పొగ వ్యాపించడంతో తాము అక్కడ్నుంచి పరుగులు తీశామని సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసిన వీడియోలో పేర్కొంది. 'కొన్ని గంటల క్రితం మేం ఉన్న ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలో భారీ పేలుడు సంభవించింది. నా కోచ్, సహాయక సిబ్బంది అక్కడ్నుంచి హుటాహుటిన పరుగులు తీశాం. అది మా అందరికీ భయానక క్షణం' అని తెలిపింది. అయితే ఇది జరిగిన కొద్దిసేపటికే దుబాయ్ విమానాశ్రయ అధికారులు, తమను సురక్షిత ప్రాంతానికి తరలించారని, తాము క్షేమంగా ఉన్నామని వీడియోలో పేర్కొంది. ఈ సందర్భంగా ఆమె విమానాశ్రయ అధికారులు, దుబాయ్‌లోని భారత హైకమిషన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.**

# ఆసీస్ క్లీన్‌స్వీప్..

## మూడో వన్డేలోనూ ఓడిన భారత్... సెంచరీతో కెరీర్‌ను ముగించిన హీలి

హోబర్ట్ : స్వదేశంలో భారత్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను ఆస్ట్రేలియా మహిళా క్రికెట్ జట్టు క్లీన్‌స్వీప్ చేసింది. వరల్డ్ చాంపియన్ హోదాలో బరిలోకి దిగిన హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం వరుసగా మూడో వన్డేలోనూ ఓడి దారుణ పరాభవాన్ని మూటగట్టుకుంది. తన కెరీర్‌లో చివరి మ్యాచ్ ఆడిన ఆసీస్ సారథి అలిస్సా హీలి (98 బంతుల్లో 158, 27 ఫోర్లు, 2 సిక్స్‌లు) భారీ శతకంతో రాణించగా బెత్ మూనీ (84 బంతుల్లో 106 నాటౌట్, 10 ఫోర్లు, 1 సిక్స్), జార్జియా వోల్ (62) రాణించారు. ఫలితంగా ఆ జట్టు 50 ఓవర్లకు 7 వికెట్ల నష్టానికి 409 పరుగుల రికార్డు స్కోరు సాధించింది.

### బౌండరీల వర్షం కురిపించిన హీలి..

వోల్, మూనీతో కలిసి శతాధిక భాగస్వామ్యాలు నెలకొల్పడంతో ఆ జట్టు ప్రత్యర్థి ఎదుట భారీ లక్ష్యాన్ని నిలుపగలిగింది. లక్ష్య ఛేదనలో భారత జట్టు ఏ దశలోనూ ఆ దిశగా సాగలేదు. మరోసారి బ్యాటింగ్ వైఫల్యంతో 45.1 ఓవర్లలో 224 రన్స్‌కే కుప్పకూలి 185 పరుగుల తేడాతో భారీ ఓటమిని చవిచూసింది. స్నేహ్ రాణా (44), జెమీమా రోడ్రిగ్స్ (42) ఉన్నంతలో కాస్త ఫర్వాలేదనిపించారు. వన్డే సిరీస్ ముగియడంతో ఇరుజట్ల మధ్య ఈనెల 6 నుంచి పెర్త్‌లో ఏకైక టెస్టు జరుగనుంది.

# సఫారీల జోరు..

## జింబాబ్వేపై అలవోక విజయం ... రజా ఆల్‌రౌండ్ మెరుపులు వృథా

ఢిల్లీ : పొట్టి ప్రపంచకప్‌లో సఫారీల జోరు కొనసాగుతుంది. ఈ టోర్నీలో ఓటమన్నదే లేకుండా ఆడుతున్న ఆ జట్టు.. సెమీస్‌కు ముందు సూపర్-8 దశనూ అజేయంగానే ముగించింది. గ్రూప్-1లో ఢిల్లీ వేదికగా జింబాబ్వేతో జరిగిన పోరులో ఆ జట్టును 5 వికెట్ల తేడాతో చిత్తుచేసింది. ప్రత్యర్థి నిర్దేశించిన 154 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని సఫారీలు 17.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించారు. ఓపెనర్లు త్వరగానే నిష్క్రమించినా డెవాల్డ్ బ్రెవిస్ (18 బంతుల్లో 42, 2 ఫోర్లు, 4 సిక్స్‌లు), రికెల్టన్ (22 బంతుల్లో 31, 4 సిక్స్‌లు), జార్జ్ లిండె (21 బంతుల్లో 30 నాటౌట్, 2 ఫోర్లు, 1 సిక్స్) ధాటిగా ఆడారు. వీరి ధనాధన్ ఆటతో జింబాబ్వే సారథి ఆల్‌రౌండ్ మెరుపులు వృథా అయ్యాయి.

బంతితో దక్షిణాఫ్రికాను (3/29) కట్టడి చేసిన అతడు.. బ్యాట్ (43 బంతుల్లో 73, 8 ఫోర్లు, 4 సిక్స్‌లు)తోనూ అదరగొట్టాడు. 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' రజ్కా౹ైక్లెవ్ మదాండె (26) ఆదుకోవడంతో మొదట బ్యాటింగ్ చేసిన జింబాబ్వే నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 153 రన్స్ చేసింది. మఫాక (2/21), బాష్ (2/40) తలా రెండు వికెట్లు తీశారు. లీగ్ దశలో ఆస్ట్రేలియా వంటి అగ్రశ్రేణి జట్టుకు షాకిచ్చి సూపర్-8 చేరిన జింబాబ్వే.. ఈ దశలో మాత్రం ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ అంచనాలను అందుకోలేక చతికిలపడింది.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com